

క్రీడల స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 21, సెప్టెంబర్ 2025 16 పేజీలు




# మీరంత ఏం చేస్తున్నారు..?

2లో

జీతాలు తీసుకుని డ్యూటీ చేస్తున్నారా..? ఇంట్లో పడుకుంటున్నారా..?

## వార్త కథనానికి.. స్పందించిన కలెక్టర్..

**డిడబ్ల్యూవోను విచారణకు ఆదేశం..**

**హుజురాబాద్‌ను సందర్శించిన జిల్లా అధికారి సరస్వతి..**

**సిడిపివోపై తీవ్ర ఆగ్రహం.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వ్యయ ప్రయాసాలకు ఓర్చి చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందించవల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టి, బ్రాండ్ షాపుల్లో, బెల్ట్‌షాపుల్లో గుడ్లు దొరకడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వ్యవస్థ పరువు పోయిందని, జిల్లా డిడబ్ల్యూవో సరస్వతి హుజురాబాద్ ఐసిడిఎస్ అధికారులపై, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం వార్త దినపత్రిక మొదటి పేజీలో " అంగట్లో సరకైన.. అంగన్వాడీ కోడిగుడ్లు " అన్న శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉదయమే జిల్లా డిడబ్ల్యూవోను విచారణకు ఆదేశించడంతో హుటాహుటిన హుజురాబాద్‌కు చేరుకున్న జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి సిడిపివో కార్యాలయానికి చేరుకుని, మీరంత ఏం చేస్తున్నారు...? జీతాలు తీసుకుని డ్యూటీ చేస్తున్నారా..? ఇంట్లో పడుకుంటున్నారా..? వైన్‌షాపుల్లో అంగన్వాడీ గుడ్లు దొరకడంతో జిల్లా పరవు రాష్ట్ర వ్యాప్తంగా పోయిందని డిడబ్లూవో అధికారిని సరస్వతి హుజురాబాద్ ఐసిడిఎస్ సిబ్బందిపై త్రీవ ఆగ్రహం వ్యక్తం చేసారు.



# జైలు జీవితం గడుపుతున్న ఖైదీలకు ఉపాధి

**జైలు సంస్కరణలలో భాగంగా వినూత్న కార్యక్రమాలు**

**ఐఓసీతో 12 ఏళ్ల అనుబంధం జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: జైళ్ల శాఖలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఖైదీలను సంస్కరించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జైలుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ విరాళంగా ఇచ్చిన వాహనం, మిషనరీ, అగర్బత్తి తయారీ యంత్రాలను డీజీ సౌమ్య మిశ్రా ప్రారంభించారు.

2లో



# ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో అన్యాయం

**అర్హులకు అందని ఇందిరమ్మ ఇల్లు.. ఆరు గ్యారెంటీల అమలులో**

**కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యం.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు అన్యాయం జరుగుతుందని, ఆరు గారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంగా ఉన్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డాడు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ పత్రిక విలేఖరుల సమావేశం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి నిర్వహించారు.

2లో

# వార్త కథనానికి.. స్పందించిన కలెక్టర్..

### డిడబ్ల్యూవోను విచారణకు ఆదేశం..
### హుజురాబాద్‌ను సందర్శించిన జిల్లా అధికారి సరస్వతి..
### సిడిపివోపై తీవ్ర ఆగ్రహం.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యయ ప్రయాసాలకు ఓర్చి చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందించవల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టి, బ్రాండ్ షాపుల్లో, బెల్ట్‌షాపుల్లో గుడ్లు దొరకడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వ్యవస్థ పరువు పోయిందని, జిల్లా డిడబ్ల్యూవో సరస్వతి హుజురాబాద్ ఐసిడిఎస్ అధికారులపై, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం వార్త దినపత్రిక మొదటి పేజీలో " అంగట్లో సరకైన.. అంగన్వాడీ కోడిగుడ్లు " అన్న శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉదయమే జిల్లా డిడబ్ల్యూవోను విచారణకు ఆదేశించడంతో హుటాహుటిన హుజురాబాద్‌కు చేరుకున్న జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి సిడిపివో కార్యాలయానికి చేరుకుని, మీరంత ఏం చేస్తున్నారు...? జీతాలు తీసుకుని డ్యూటీ చేస్తున్నారా..? ఇంట్లో పడుకుంటున్నారా..? వైన్‌షాపుల్లో అంగన్వాడీ గుడ్లు దొరకడంతో జిల్లా పరవు రాష్ట్ర వ్యాప్తంగా పోయిందని డిడబ్లూవో అధికారిని సరస్వతి హుజురాబాద్ ఐసిడిఎస్ సిబ్బందిపై త్రీవ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజల సొమ్మును ప్రభుత్వం జీతాలుగా తీసుకుంటూ, దానికి తగినట్లుగా పనిచేయాలే కానీ, ఆఫీసులో కూర్చుంటే గ్రామాలలో పర్యవేక్షణ లేక, అంగన్వాడీ కేంద్రాలు ఇష్టరాజ్యంగా నడిపిస్తున్నారని సరస్వతి మందలించారు. హుజురాబాద్ పట్టణంలో చిన్న పిల్లలకు అందించవల్సిన పౌష్టికాహారాన్ని బ్రాండి షాపులలో పర్మిట్ రూంలకు అమ్ముకోవడంపై మీడియాలో వచ్చిన కథనానికి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నదని ఆమె అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్‌లో గల రేణుక ఎల్లమ్మ వైన్స్ పక్కన ఉన్న పర్మిట్ రూంలో మందుబాబులకు అంగన్వాడీ గుడ్లు ఆహారంగా మారిన సంఘటనపై జిల్లా అధికారిని సరస్వతి సమగ్ర విచారణ జరిపారు. ఈ సంఘటనలో హుజురాబాద్ సిడిపివో సుగుణ సూపర్‌వైజర్లపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం పిల్లలకు, మహిళలకు




కేటాయించిన కొడిగుడ్లు అంగన్వాడీ కేంద్రం నుండి పర్మిట్ రూం షాపు ఓనర్‌కు గుడ్లు చేరిన వైనంపై జిల్లా అధికారిని విచారణ జరిపారు. అంగన్వాడీ గుడ్లను ఏకంగా బెల్ట్‌షాపులో విక్రయానికి పెట్టడంపై దీనికి సంబంధించిన వ్యక్తి వెంకటేశ్వర్లును ఆమె మందలించారు. హోటల్‌లో అంగన్వాడీ గుడ్లు పెట్టరాదని, పాత్రికేయులు కొందరు సమాచారం ఇచ్చి మందలించిన దుకాణందారు పట్టించుకోకపోవడం పట్ల అధికారిని ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించడం జరిగిందని, సమగ్ర న్యాయ విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందజేస్తామని డిడబ్ల్యూవో సరస్వతి తెలిపారు. ఈ గుడ్లు మండలంలోని రంగాపూర్ అంగన్వాడీ కేంద్రం నుండి వచ్చినట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. రంగాపూర్‌కు వెళ్లి అక్కడ విచారణ చేయడం జరిగిందని అధికారిని తెలిపారు. లబ్దిదారులకు ఇచ్చిన కొడిగుడ్లు వారు తినకుండా భద్రపర్చుకుని, అమ్ముకున్నారని అంగన్వాడీ కేంద్రం బాధితులు వివరించినట్లు తెలిపారు. అంగన్వాడీ గుడ్లు విక్రయించిన వెంకటేశ్వర్లును స్థానిక ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో జిల్లా అధికారిని సరస్వతి వెంట పలువురు అధికారులు, స్థానిక సిడిపివో సుగుణ, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు. జిల్లా అధికారిని విచారణ సమయంలో అంగన్వాడీ సెంటర్‌లో ఉండవల్సిన కొడిగుడ్ల ట్రేలు పర్మిట్ రూంలో దర్శనమివ్వడంతో ఒక్కసారి అధికారులు కంగుతినడం కొసమెరుపు.



# జైలు సంస్కరణలలో భాగంగా వినూత్న కార్యక్రమాలు

### ఐఓసీతో 12 ఏళ్ల అనుబంధం జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** జైళ్ల శాఖలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఖైదీలను సంస్కరించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జైలుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ విరాళంగా ఇచ్చిన వాహనం, మిషనరీ, అగర్బత్తి తయారీ యంత్రాలను డీజీ సౌమ్య మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైలు జీవితం గడుపుతున్న ఖైదీల సంక్షేమం కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు .కంప్యూటర్ల ద్వారా ఖైదీలకు డిజిటల్ రంగంపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. దేవాలయాల్లో పూజలకు వినియోగించిన పువ్వుల ద్వారా అగర్బత్తిలను తయారు చేసే విధానం ఇప్పటికే కరీంనగర్ జిల్లా జైల్లో కొనసాగుతుందని తాజాగా ఐఓసీఎల్ సంస్థ ఇచ్చిన మిషనరీ తో ఉత్పత్తి మరింత పెంచి మరి కొంతమందికి ఉపాధి పెంచే అవకాశం లభించిందన్నారు. దీనివల్ల ఆదాయం పెరగడంతో పాటు సంస్కరణలు మరింత ముందుకు తీసుకువెళ్లే మార్గం ఏర్పడిందన్నారు. 12 ఏళ్లుగా జైళ్ల శాఖతో అనుబంధం కొనసాగుతున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి ఖైదీలకు ఉపాధి కల్పిస్తుందని అన్నారు. తాజాగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా కరీంనగర్ జిల్లా జైలుకు మిషనరీ అందించడం వారి ఉపాధికి మరింత దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా జైల్లో ఖైదీలకు అందిస్తున్న భోజన వసతి వైద్య న్యాయ సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీ వెంట వరంగల్ జైళ్ల శాఖ డిఐజి సంపత్, ఐఓసీ చీఫ్ మేనేజర్ స్వామినాథరావు, కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ విజయ డేని, జైలర్లు శ్రీనివాస్, రమేష్ పరుశురాం, శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ జైలర్లు సుధాకర్ రెడ్డి, రమేష్, అజయ్, సిబ్బంది పాల్గొన్నారు



# క్రీడల స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
### క్రీడలతోనే శరీరక దృఢత్వం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు స్నేహ భావాన్ని పొందిస్తాయని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలోజిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. క్రీడల ద్వారా పని ఒత్తిడిని తగ్గించుకుని మానసికంగా దృడంగా ఉండాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు అనుభవంగా మలుచుకొని విజయం సాధించే దిశగా పట్టుదలతో కృషిచే యాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొనాలని కోరారు. ఈరోజు క్రీడల పోటీలలో క్రికెట్ 8 జట్లు వాలీబాల్ బాలురు 9 జట్లు బాలికలు 3 జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ లో 32 మంది పాల్గొన్నారు. దీంతోపాటు మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా లెమన్ స్పూన్ మరియు మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ , డిఆర్డిఓ రఘువరన్ , జిల్లా అధ్యక్షులు పడాల విశ్వాసాద్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇల్లు
# కేటాయింపులో అన్యాయం

### అర్హులకు అందని ఇందిరమ్మ ఇల్లు
### ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యం
### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు అన్యాయం జరుగుతుందని, ఆరు గారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంగా ఉన్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డాడుజగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లోశనివారం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ పత్రిక విలేఖరుల సమావేశం మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పులేశ్వర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పేదలకు అన్యాయం. జరిగిందన్నారు ఆరు గ్యారెంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫెయిల్ కావడమే కాక అర్హులకు అందగా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసంమన్నారుఇందిరమ్మ ఇళ్ల పేరుతో నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఆరు ప్రధాన గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తొలి విడతలో 4.5 లక్షల ఇండ్లు ఇస్తానని చెప్పింది.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 3000 కోట్లు జీవో విడుదల చేసిన రాష్ట్రప్రభుత్వం అన్నారు పైసలిచ్చినోళ్ళకే ఇందిరమ్మ ఇళ్లు...! డబ్బులు వసూళ్లు చేస్తున్న అధికారు పార్టీ నాయకులు, అధికారులు అని పేర్కొన్నారు. ఊరూరా అర్హుల జాబితాలపై నిరసనలు కొంత మంది ఏకంగా ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి అన్నారుబిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు పారదర్శకం అర్హులైన లబ్ధిదారులకు ఇస్తే కార్యకర్తలకు ఇస్తున్నారని గత ప్రభుత్వాన్ని బద్నాం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయడానికి కమిటీలు కావాలన్నారు. మండలంలో ఒక గ్రామాన్నిఎంపిక చేస్తే ఈ పథకం సక్సెస్ అవుతుందా..? ఒక మండలంలో సుమారు 30 గ్రామాలు ఉంటే, మిగిలిన గ్రామాల్లో పేదవారు ఉండరా అన్నారు. ఈ పథకం నిర్వహించే పద్ధతి ఇదేనా..? ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం, తెలివితక్కువ నిర్ణయం అన్నారులబ్ధిదారులను గుర్తించి 5 సంవత్సరాల్లో విడతల వారిగా అందరికీ ఇవ్వాలి అన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం నియోజకవర్గానికి 3,500 మంజూరు ఇస్తే మొత్తం 4.50 లక్షల లబ్దిదారులకు 5 సంవత్సరాల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి అవుతుందా, ఇప్పటికే 22 నెలల కాలం గడిచిపాయింది అన్నారు ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా నుంచి కాంగ్రెస్ నాయకులు, అధికారులు తన పేరును తొలగించి అన్యాయం చేశారని మనస్తాపంతో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లికి చెందిన కుమ్మరి రవీందర్ పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు అన్నారుఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, వొల్లెం మల్లేశం, తుమ్మ గంగాధర్, హరీష్ కల్లూరి, ప్రణయ్, కొండపలకుల సన్నిత్ రావు, ఆయిల్నేని ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ బతుకమ్మ వేడుకలు

### జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

పట్టణంలోని విద్యానగర్ శ్రీ చైతన్య హై స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయిపిల్లలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ గంగారెడ, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఉమా, ప్రిన్సిపాల్ సుమలత, సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో అన్యాయం

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు అన్యాయం జరుగుతుందని, ఆరు గారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంగా ఉన్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డాడుజగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లోశనివారం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ పత్రిక విలేఖరుల సమావేశం మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పులేశ్వర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పేదలకు అన్యాయం. జరిగిందన్నారు.ఆరు గ్యారెంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫెయిల్ కావడమే కాక అర్హులకు అందగా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారుఇందిరమ్మ ఇళ్ల పేరుతో నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఆరు ప్రధాన గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తొలి విడతలో 4.5 లక్షల ఇండ్లు ఇస్తానని చెప్పింది.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందిఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 3000 కోట్లు జీవో విడుదల చేసిన రాష్ట్రప్రభుత్వం అన్నారు.ఒక మండలంలో సుమారు 30 గ్రామాలు ఉంటే, మిగిలిన గ్రామాల్లో పేదవారు ఉండరా అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, వొళ్లెం మల్లేశం, తుమ్మ గంగాధర్, హరీష్ కల్లూరి, ప్రణయ్, కొండపలకుల సన్నిత్ రావు, ఆయిల్నేని ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ లైన్ వద్దంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకున్న వ్యక్తి

గట్టుదుద్దెనపల్లి లో ఘటన

మానకొండూర్: ప్రభాతవార్త:



మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో శనివారం తమ ఇంటిపై నుండి కరెంట్ లైన్ వేయవద్దంటూ ఓ వ్యక్తి ట్రాన్స్ కో అధికారుల తీరును నిరసిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిరసనకు దిగాడు.గ్రామస్తుల వివరాల ప్రకారం..గట్టుదుద్దెనపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు విద్యుత్ లైన్ పనులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన ఆకుల గోపాల్ (గోపి) అనే వ్యక్తితో పాటు అతని కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు.తమ ఇంటిపై నుండి విద్యుత్ లైన్ వేస్తే భవిష్యత్ లో తాము కొత్త ఇళ్ళు నిర్మించుకుంటే తమకు ఇబ్బంది అవుతుందని,విద్యుత్ లైన్ వేయడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో స్థానికులు అడ్డుకున్నారు.సమాచారం అందుకున్న మానకొండూర్ సిఐ సంజీవ్ గట్టుదుద్దెనపల్లికి చేరుకొని నిరసన తెలుపున్న గోపాల్ తో మాట్లాడి శాంతింపజేశారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంట్ లైన్ వేయాలని ట్రాన్స్ కో ఏఈ,విద్యుత్ కాంట్రాక్టర్ కు సూచించారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఓ యువతిని మోసం చేయడమే కాకుండా, ఆమె ఇంటికి నిప్పంటించడానికి ప్రయత్నించిన నిందితుడిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు నగరానికి చెందిన చెక్కిళ్ల శివసాయి అనే వ్యక్తి, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఓ 24 ఏళ్ల యువతిని పరిచయం చేసుకున్నాడు. శివసాయి తరచూ ఆమెతో ఫోన్‌లో మాట్లాడుతూ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో గత సంవత్సరం ఆగస్టులో ఆమె నుంచి రెండు తులాల బంగారు చైన్‌ను తీసుకున్నాడు. అయితే మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకపోవడంతో యువతి శివసాయి కి దూరం పెట్టింది.



దీంతో ఆగ్రహానికి గురైన శివసాయి ఈ నెల 7న అర్ధరాత్రి తన స్నేహితుడితో కలిసి యువతి ఇంట్లో నిద్రిస్తుండగా, ఇంటి ముందు పెట్రోల్ పోసి నిప్పంటించడానికి ప్రయత్నించాడు. పెట్రోల్ వాసన రావడంతో కుటుంబ సభ్యులు కేకలు వేయగా, నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేసి శివసాయిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై రాజన్న వెల్లడించారు.

## చేయూతనివ్వడం అభినందనీయం

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీధి అమ్మకందారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసి చేయూతనివ్వడం అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. టర్న్ రౌండ్ గ్లోబల్ సర్వీసెస్ నిర్వాహకుడు అరవింద వెంకట్ కొత్తపల్లి సహకారంతో కరీంనగర్ రోటరీ ఆధ్వర్యంలో 30 మంది పేద వీధి అమ్మకందారులకు తోపుడుబండ్లను, నలుగురు దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు.శనివారం కళాభారతి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వనిధి యోజనలో భాగంగా జిల్లాలో అనేకమంది వీధి అమ్మకం ద్వారులకు గుర్తింపు లభించిందని తెలిపారు. వీధి అమ్మకందార్లకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్ సూపరిం టెండెంట్ వీరారెడ్డి, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రామ్ ప్రసాద్, ఛైర్మన్ రమేష్ వంగల, పిడిజె డి.కె.ఆనంద్, ఏడీజే వెంకట కిషన్, జిల్లా అధ్యక్షుడు పసుల తిరుపతి, కార్యదర్శి పవన్ కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

## 22న జిల్లా స్థాయి చెస్ పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 22న పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య, పడాల నాగరాజు సంయుక్త ఆధ్వర్యంలో పడాల చిన్న మల్లయ్య గౌడ్ స్మారక చదరంగ పోటీలు పెద్దపల్లిలో నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, ఎం.భాను విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ.1500 నుండి 8వ బహుమతి రూ.200 వరకు నగదు బహుమతులు, అండర్ 9, 11, 15 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. వరాలకు 9515342207, 9848676263, 8096659481 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## యువకునిపై కత్తితో దాడి

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల పట్టణంలోని బంజారా నగర్ కు చెందిన ఇద్దరు యువకులు పాతకక్షలతో కత్తితో దాడి చేసిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి రాథోడ్ ముఖేష్ నాయక్ అనే యువకుడు అతని బంధువు వరుసైన బోడ రఘురాం ల మధ్య గొడవ జరిగింది. గతంలో వీరిరువురి మధ్య గతంలో ఉన్న పాత కక్షలను మనసులో పెట్టుకొని ముఖేష్ నాయక్ పై రఘురాం కత్తితో దాడి చేయగా కడుపులో, చేతి భాగంలో రక్త గాయాలయ్యాయి. బాధితుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వివరించారు.

## హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

కోరుట్ల యువకుడు నికేష్ మృతి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు కు చెందిన యువకుడు హైదరాబాద్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. కోరుట్ల కు చెందిన అన్నం నికేష్ (27) హైదరాబాదులో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి ఉద్యోగం ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో నికేష్ తలకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించగా శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. చేతి కందిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా నికేష్ కుటుంబ సభ్యులు కన్నీరుమన్నీరుగా విలపించారు.

# నేరాలు-దారుణాలు

## ఉద్యోగం రాలేదని బెంగతో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

పండుగ వేళ కుటుంబంలో విషాద ఘటన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పండుగ వేళ ఒక కుటుంబంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. ఉద్యోగం రాలేదని మనస్థాపంతో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట మండలంలో చోటు చేసు కుంది. మండల పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన అల్లే ప్రియాంక (24) ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది. తండ్రి అల్లే రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన కూతురు ప్రియాంక మూడేళ్ల క్రితం బీటెక్ పూర్తిచేసుకుని సంవత్సరం ప్రైవేట్ ఉద్యోగం చేసిందన్నారు. ఆ ఉద్యోగం నచ్చక మానేసి రెండేళ్లుగా హైదరాబాదులో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం పండుగ కు హైదరాబాద్ నుండి తిరిగి వచ్చిన తన కూతురు మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో తన చున్నితో ఇంట్లోని దూలానికి ఉరివేసుకున్నట్లు ఫిర్యాదులో వివరించారు. తక్షణము ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే చనిపోయినట్లు వైద్యులు దృవీకరించినట్లు తెలిపారు. ఉద్యోగం రావడంలేదని తరచూ మనస్తాపంతో చెప్తుండేదని, అదే బెంగతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## అనుమతి లేకుండా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

చందుర్తి,సెప్టెంబరు 20: ప్రభాతవార్త:



అనుమతి లేకుండా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న టేకు కలప ను శనివారం పట్టుకున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం చందుర్తి మండల కేంద్రానికి చెందిన బొల్లు దేవరాజు చందుర్తి గ్రామ శివారు లోని అటవీ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా రెండు టేకు దుంగలను అక్రమంగా నరికి, తన ద్విచక్ర వాహనం ఫ్యాషన్ ప్రో నంబర్ ఏపీ 15 ఏవి 2706 పై తరలిస్తుండగా చందుర్తి బస్టాండ్ లో పట్టుకున్నట్లు తెలిపారు. టేకు దుంగలతో పాటు ద్విచక్ర వాహనాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రేమ వ్యవహారంతో సింగరేణి యువ కార్మికుడు ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ప్రేమ వ్యవహారంతో సింగరేణి యువ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీలో చోటు చేసుకుంది. కాలనీలోని ఎస్టి 2 175 సింగరేణి క్వార్టర్‌లో నివాసముండే తప్పెట్ల పవన్ కుమార్ (27) శనివారం తెల్లవారుజామున బెడ్ రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడిది మహబూబ్‌బాద్ జిల్లా మల్యాల గ్రామం కాగా, సింగరేణి ఎఎల్‌పి గనిలో సీనియర్ సర్దార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఘటన స్థలానికి గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, సిఐ లింగమూర్తి చేరుకొని పరిశీలించారు. మృతుని మరణం వెనుక ఒక అమ్మాయితో ఉన్న ప్రేమ వ్యవహారమే కారణమని మృతుని తండ్రి ఫిర్యాదు ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఫ్రీజర్ పనిచేయక కుళ్లిన శవం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఫ్రీజర్ చెడిపోవడం వల్ల అందులో ఉంచిన మృతదేహం కుళ్లి పోయింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందగా అతని మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రీజర్ లో ఉంచారు. కానీ అది పనిచేయక పోవడంతో మృత దేహం కుళ్లిపోయి వాసన వచ్చింది. ఇది గుర్తించి పలువురు ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ కు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలను ప్రభుత్వం వెంటనే బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

**కోరుట్ల/ భీమారం/ మేడిపల్లి, ప్రభాతవార్త :**





కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్, గ్లోబల్ హైట్స్, సాయి జీనియస్, లిటిల్ జీనియస్, కేరళ, లిటిల్ ఫ్లవర్, కోరుట్ల పబ్లిక్ స్కూల్, గడి ప్రభుత్వ పాఠశాలగడి ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, భీమారం మండలంలోని మన్నెగూడ గ్రామంలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, మేడిపల్లి మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సరస్వతి విద్యాలయంలో ముందస్తు దసరా, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మ లను తయారుచేసి నిమజ్జనం చేశారు. పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్య క్రమాల్లో ఆయా పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం

**భీమారం, ప్రభాతవార్త**



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా 15 రోజులపాటు బిజెపి నేతలు సేవా పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భీమారం మండలం మోత్కరావుపేట గ్రామంలో బిజెపి అధ్యక్షులు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామ పంచాయతీ నుండి బైపాస్ రోడ్డు వరకు పలుచోట్ల చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్నాడి జలపతి రెడ్డి, గంగారెడ్డి, ఉపాధ్యక్షులు తిరుపతి, గోపు సాయిరెడ్డి, బోరగంట్ల సంతోష్, వనపర్తి దశరథం, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ రాము, లింగం గౌడ్, కార్యదర్శి బోయినపల్లి ప్రవీణ్ రావు, యువ నాయకులు జంగా మధుకర్, శేఖర్, వంశీ, పెద్ది మధు, గంగాధర్, నాగేష్, రాపర్తి రమేష్, సత్యాపల్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలం పసునూరు గ్రామానికి చెందిన మాలోతు సత్యనాయక్ (51) అనే వ్యక్తి ఉదయ సమయంలో పసునూరి గ్రామంలోని తన పొలానికి వెళ్లి, అక్కడ కోతుల బెడద కోసం అమర్చిన విద్యుత్ తీగకు అనుకోకుండా ప్రమాదవశాత్తు తగిలి కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు ఆడ బిడ్డలు ఒక కొడుకు ఉన్నారు. మృతుడి భార్య మాలోతు భూమిక యొక్క ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## చెస్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన కేపీస్ విద్యార్థి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



ఎస్జీఎఫ్ లో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ జగిత్యాల లో ని పొన్నాల గార్డెన్ లో నిర్వహించగా వివిధ పాఠశాల ల నుండి దాదాపు 300 పైగా విద్యార్థులు పాల్గొనగా కేపీస్‌విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. శ్రీకీర్తన (9వ తరగతి) దాదాపు ఏడు రౌండ్స్ విజయంతంగా గెలిచి జిల్లా స్థాయి మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ కి ఎంపికయ్యారు. అలాగేగోనే హసిని (9వ తరగతి) జిల్లా స్థాయి 5వ స్థానం సాధించగా ధృతిక బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రైజ్ పొందారు. విజేతలకు పతకాలు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూవిద్యార్థులను అకాడెమిక్స్ తో పాటు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించడం వలన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఇది కేపీఎస్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ నాయకులకు ప్రజల ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త ..**



ఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ శాఖ తరపున పట్టణంలో ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలను లబ్ధిపరుచడం పై హర్షం వ్యక్తం చేస్తూ కోరుట్ల పట్టణం లోని మోమిన్ పుర ప్రాంతానికి చెందిన షేఖ్ అబూబకర్, హాఫెజ్ షేఖ్ అబూజర్ లు ఎం.ఐ.ఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ రఫీ, కార్యదర్శి అబ్దుల్ వాజిద్, పార్టీ నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేఖ్ అబూబకర్, హాఫెజ్ షేఖ్ అబూజర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఎంఐఎం పార్టీ నాయకులు చాలా చక్కగా ప్రజల సమస్య లను పరిష్కరిస్తున్నారని, వారి ప్రజా సేవా కార్యక్రమాలు హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్, అబ్దుల్ రహీం, సురేష్, మహమ్మద్ కలీం, సహాయ కార్యదర్శులు, అబ్దుల్ హాఫీజ్ ఖురైషి యూత్ ఐకాన్, మహమ్మద్ సల్మాన్, షేక్ మోయిన్, మొహమ్మద్ నాహీద్, మహబూబ్ ఖాన్, షేక్ అక్బర్, షేఖ్, సయ్యద్ అస్లాం, మొహమ్మద్ దావూద్, అబ్దుల్ ఖదీర్ పాష భాయ్, అబ్దుల్ ఖయ్యూం, మొహమ్మద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవా లో భాగంగా శ్రమదానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కోరుట్ల బస్టాండ్ ప్రాంగణంలో శుభ్రపరచారు. ఈ మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించ బడుతుందన్నారు. పట్టణంలోని యువకులు, స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ,అశోక్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను తనిఖీ చేసిన అధికారి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంఘంలోని స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు, ఈ పాస్ మిషన్ ను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు చేయాలని తెలిపారు. యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి నాగమణి, వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, సీతఈఒ మహేందర్, రైతులు తదితరులున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫన్ డే కార్యక్రమం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి ఆదేశాల మేరకు శనివారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు అధ్యక్షతన ఫన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులతో పాటు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డా. పి. తిరుపతి విద్యార్థులకు స్మార్ట్ లక్ష్యాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రణాళిక బద్ధంగా లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థులకు లక్ష్యసాధన మేలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జి బి. భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెప్యాల గ్రామంలో పోషణ మాసం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో పోషణ మాసం సందర్భంగా శనివారం రోజున కిషోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, తల్లుల కోసం ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.సుధారాణి ప్రధాన అతిథిగా పాల్గొని, పోషకాహార ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. పిల్లల ఎదుగుదల, తల్లుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంత అవసరమో వివరించారు. ప్రైమరీ స్కూల్ టీచర్ మునిస్వామి మేడం, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, ఉమా, అంజలి, సుజాత ఈ సందర్భంగా మాట్లాడి, పౌష్టికాహారంపై విద్యార్థులకు, గ్రామీణ మహిళలకు చైతన్యం కలిగించారు. అవగాహనా కార్యక్రమ అనంతరం, సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలు కూడా గ్రామ మహిళలతో కలసి నిర్వహించారు. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని, పోషణ మాసం ప్రాముఖ్యతను మరింత అర్థం చేసుకున్నారు.

# రాజన్న ఆలయానికి రావాలని శృంగేరి జగద్గురును ఆహ్వానించిన ప్రభుత్వ విప్

**- ఆలయంలో పనుల తీరు తెన్నులు, ప్రగతి వివరాలను వివరించి, ఆహ్వాన పత్రిక అందజేత**

వేములవాడ, ప్రభాతవార్త:

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రావాలని శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు. శనివారం వారిని రాజన్న ఆలయ ఈవో రమాదేవి, ఆలయ బృందంతో కలిసి ప్రభుత్వ విప్ కలిశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన క్షేత్ర విస్తరణ అభివృద్ధిలో భాగంగా స్వామివారి విజయ యాత్రను పురస్కరించుకొని రాష్ట్ర పర్యటన ఉన్నందున స్వామివారులను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.రాజన్న క్షేత్రానికి వచ్చే మాసంలో తప్పకుండా వస్తామని, వారి ఆశీస్సులను ఈ సందర్భంగా అందజేశారు. ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేములవాడ



రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పుల పురోగతిపై స్వామివారికి వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ బృందం శృంగేరిలోని శ్రీ శారద అమ్మవారిని దర్శించుకొని, తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఇన్‌ఛార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్, శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మ ఉన్నారు.

# మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచిన ఖతార్ రూమ్మేట్స్

రుద్రంగి ప్రభాతవార్త:



మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచిన ఖతార్ రూమ్మేట్స్.తమతో ఖతార్లో పనిచేసిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందడన్న విషయం తెలుసుకొని చలించిపోయిన తోటి స్నేహితులు ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలనీ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నగదు సేకరించిన మొత్తాన్ని మిత్రుడి కుటుంబానికి అందజేశారు. వివరాల్లోకి వెళితే రుద్రంగి మండల కేంద్రంనికి చెందిన పరకుశం శేషాద్రి గత కొన్ని రోజుల ముందు అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఖతార్లో పనిచేసిన మిత్రులు శనివారం ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి చేతుల మీదుగా 11500 నగదును వారి కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరం ఉన్న చేస్తామని హామీ ఇచ్చారు .ఎవరైనా దాతలు ఉంటే ఈ నిరుపేద కుటుంబానికి సహాయం చేసి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మిత్రులు నంద్యాడపు మనోజ్, శ్రీనివాస్,న వీన్,గణేష్, చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డాక్టర్ సౌమ్య మిశ్ర శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆమెకు అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం కల్యాణ మండపంలో వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ స్వామి వారి శేష వస్త్రం, అమ్మవారి వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట జైళ్ల శాఖ డిఐజీ సంపత్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఎస్ఐ ఎల్లా గౌడ్, ఆర్ఎస్ఐ



రాజు, ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఆలయ సిబ్బంది, పోలీసులున్నారు.

# పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:

అంగనవాడి సెంటర్లో పిల్లలకు పోషక ఆహార విలువలు గల పదార్థాలను అందించాలని బిజెపి నాయకులు సోదర గోని సాయి కృష్ణ గౌడ్ అన్నారు కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో పోషక ఆహారం సందర్భంగా పిల్లల తల్లిదండ్రులతో వంటల ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక విలువల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ గీత బిజెపి నాయకులు శ్రీహరి రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా గాయత్రిలో బతుకమ్మ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను విద్యార్థినీలు, ఉపాధ్యాయులు తీసుకు వచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లంకి రజిని శ్రీనివాస్ హాజరై ముందుగా గౌరమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు ఆట పాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అల్లంకి రజిని శ్రీనివాస్ బతుకమ్మ పండగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో రజనీ దేవి, ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయురాల్లు పాల్గొన్నారు.

# వెంటనే సిఎంపిఎఫ్‌ను అప్డేట్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలి


గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంట్రాక్టు కార్మికుల సిఎంపిఎఫ్‌ను అప్డేట్ చేసి పాస్ పుస్తకాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, రాష్ట్ర కార్యదర్శి వెల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని రీజనల్ సీఎంపీఎఫ్ కార్యాలయంలో రీజనల్ కమిషనర్ 1, 2లను కలిసి శనివారం వినతి అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎఫ్ 2022-23 నుండి నేటి వరకు సీఎంపిఎఫ్ అప్డేట్ చేయలేదని, పాస్ పుస్తకాలు ఇవ్వలేదని అన్నారు. దీని వల్ల కార్మికుల్లో అనేక అపోహలు, అనుమానాలు ఉన్నాయని అన్నారు. అంతే కాకుండా కార్మికులు తీవ్ర ఆందోళనలు చెందుతున్నారని అన్నారు. వెంటనే సిఎంపిఎఫ్‌ను అప్డేట్ చేసి, పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు.

# బాలికలు సెల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



బాలికలు సెల్ ఫోన్ లు, సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇన్చార్జ్ ఎస్సై ప్రమీల అన్నారు శనివారం చందుర్తి మండలం జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన" సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్సై ప్రమీల మాట్లాడుతూ బాలికలు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన వ్యామోహాలకు లోనై జీవితాలను పాడు చేసుకుని తల్లిదండ్రులకు దుఃఖం మిగిల్చరాదని సూచించారు. బాలికలు మోసపోయే అవకాశాలను సోదాహరణంగా వివరించారు, ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకుని అన్ని రంగాల్లో రాణిస్తూ జీవితాన్ని సాఫల్యంగా తీర్చిదిద్దుకోవాలన్నారు,ఎలాంటి అప్రమత్తత లేదా సమస్య వచ్చినా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే బాలురు మద్యం, మత్తు పదార్థాలు ఇతర హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని, అటువంటి అలవాట్ల వలన తలెత్తే సమస్యలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఎపిసి చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు మహేష్, జావీద్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య, అంజయ్యలతో పాటు షీ టీమ్ సభ్యులు, వీరయ్య, శ్రీనివాస్, శ్రీలత పాల్గొన్నారు.

# వేముల అశోక్‌కు అవార్డు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని చెందిన నటుడు వేముల అశోక్ గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం కంట్రీ క్లబ్ వేదికగా కళా రంగంలో సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డును అందజేశారు. తనకు ఈ అవార్డు అందజేయడం పట్ల నిర్వాహకులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ముందస్తుగా కృష్ణవేణిలో బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో కృష్ణవేణి హైస్కూల్‌లో శనివారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పాఠశాలకు తీసుకు వచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసి బతుకమ్మ పాటల నడుమ ఆటలు ఆడుతూ ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషక వారోత్సవాలు

ప్రభాతవార్త కోనరావుపేట:



మండలంలోని శివంగలపల్లె అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగలక్ష్మి ఆధ్వ ర్యంలో పోషణ అభి యాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో దొరికె ఎక్కువ పోషక విలువలు కలిగినే ఆహారం తీసుకోవాలని పోషక ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రేణుక తల్లులు గర్భిణీ లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# అటవీ సంపద సంరక్షణకు సమన్వయంతో పని చేయాలి

అటవీ సంపద సంరక్షణకు సమన్వయంతో పని చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షి ంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి కరుణాకర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య అటవీ యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎసిపిలు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

- సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి , షాదిముబారక్ చెక్కుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో 820 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.2,64,06,900 విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను, అదేవిధంగా 133 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.1,33,15,428 విలువజేసే చెక్కులను తహశీల్దార్ రాజయ్య, స్థానిక నాయకులతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను అందిస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, తాను నిరంతరం పని చేస్తున్నామని తెలిపారు. అధునాతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని, ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులు నూగిళ్ల మల్లయ్య, మస్రత్ తదితరులున్నారు.

## ఆసరా పెన్షన్ లు పెంచాలని వినతి

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని నడికుడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆసరా,చేయూత పెన్షన్లను వెంటనే పెంచాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి శనివారం వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా అప్పం చిన్నారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 23 నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు మేనిఫెస్టోలో ఇచ్చిన పెన్షన్ల హామీలను అమలు చేయలేదని,వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం,6000 పెన్షన్, కండరాల క్షీణత కలిగిన వారికి 15000 రూపాయలు,వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు,గీతా కార్మికులకు 4000 రూపాయలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు పరచవలసినదిగా కోరుతూ గ్రామపంచాయతీ సెక్రటరీ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో, వికలాంగుల గ్రామ అధ్యక్షుడు మెట్టు అశోక్,వికలాంగ సభ్యులు బండమీది వెంకటేష్,బండమీది పద్మ,రత్నాపురం నర్సు,ఎమ్మార్పీఎస్ గ్రామ సభ్యులు ఆకుల గంగారం, చందా సాయన్న,డొంకేశ్వర్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రిసెంట్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

కల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో ఉన్న క్రిసెంట్ ఉన్నతపాఠశాల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రి సెంట్ పాఠశాల చైర్మన్ సయ్యద్ వజహతుల అయాజ్ సీఈవో తహబిలాల్ మేనేజింగ్ డైరెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు లాంటిది. ఈ పండుగను చెడుపై విజయం సాధించడానికి చిహ్నంగా జరుపుకుంటారని అన్నారు అంతే కాకుండా దీనిని తొమ్మిది రోజులు రకరకాల పేర్లతో జరుపుకుంటారని తెలిపారు. దీని యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో మా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ ఎండి జాఫర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముందస్తుగా ఘనంగా బతుకమ్మ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఫెంటాస్టిక్ ఫ్రెండ్స్ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ పూల పండుగ, ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. గ్రామ, పట్టణ, ధనిక, బీద అనే తేడా లేకుండా చేసుకునే ఏకైక పండుగ బతుకమ్మని, మన సంస్కృతి సాంప్రదాయాలకి అద్దం పట్టే పండుగ మన బతుకమ్మ పండగ అన్నారు. ఈ కార్యక్రమంలో శైలజ, మమత, అక్షర, రజిత, స్వాతి, మంజుల,రజినీ, జయశ్రీ, రోజా, స్వప్న, ఎ.స్వప్న తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త

## పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణ పరిశుభ్రతకు ప్రజలు తమ వంతు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పార్కులో గడ్డి చెట్లను కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని,పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని,మీ వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని, పక్క వారికి కూడా తెలియచేయాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ నా దేశ పరిశుభ్రతకు మా వంతు సహాయంగా దేశంలో స్వచ్ఛ పరిశుభ్రతకు సహాయపడాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని,చెత్తను మురికి కాలువల్లో,రోడ్లపై గాని వేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని తెలిపారు.పట్టణ ప్రజలు ఊరి చివర రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను పడేసి అపరిశుభ్రం చేయరాదని, మన ఊరిని పరిశుభ్రంగా ఉంచాలని,ఇందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ మోహన్ సూచించారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో బయో మెడికల్ చెత్త వేయవద్దు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో బయో మెడికల్ చెత్తను వేయరాదని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ఆర్ఎంపీ లకు శనివారం మున్సిపల్ కమిషనర్ మోహన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..బయో మెడికల్ వేస్ట్ (ఇంజక్షన్స్, సిరంజేస్)ను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మాత్రమే వేయాలని తెలిపారు.బయో మెడికల్ వేస్ట్ ని బహిరంగ ప్రదేశంలో వేయడం వలన ప్రజలకు,చెత్త సేకరించే పారిశుద్ధ కార్మికులకు,మూగజీవాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,అందువల్ల బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని కేవలం ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మాత్రమే ఇవ్వగలరని సూచించడం జరిగింది.ఈకార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్,పట్టణ ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

రామగిరి, ప్రభాత వార్త:



స్థానిక కాకతీయ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శనివారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, కరస్పాండెంట్ సర్వేశం, పాఠశాల ఇన్చార్జి ఊదారి మమత, పడాల మల్లేష్, వీణవంక శ్రీకాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పూలనే పూజించే పండుగకు వేళాయె

నేటి నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభం

సంప్రదాయ బతుకమ్మ ఉత్సవాలకు గ్రామాలు.. పట్టణాలు సిద్ధం

గౌరమ్మను కొలువనున్న ఆడపడుచులు

ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని ప్రత్యేక పండుగ

అధికారయంత్రాంగం ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు



*సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 20, 20ప్రభాతవార్త*

దేశాలలో ఎక్కడా లేని విదంగా కేవలం తెలంగాణ రాష్ట్రం లో మాత్రమే జరుపుకునే ప్రత్యేక పండుగ బతుకమ్మ పండుగ. పూలనే పూజించే పండుగకు రాజన్న సిరిసిల్ల జిల్లా లో సర్వం సిద్ధమవుతోంది. ఊరూరా పట్టణాల్లో బతుకమ్మ వేడుకలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. సాంప్రదాయ వేడుకలకు అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటులు జరుగుతున్నాయి. గౌరమ్మను కొలవనున్న ఆడపడుచులు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగకు వేళ అయింది. ఈ నెల 21 వ తేదీన భాద్రపద మాసం అమావాస్య నుంచి దుర్గాష్టమి వరకు బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నారు. ఈసారి ఉత్సవాలను ఘనంగా చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ బతుకమ్మనే తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసింది. తెలంగాణ ప్రజలకు ఆరాధ్య దైవంగా కలకాలం నిలిచిపోయింది. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోని వాడవాడనా బతుకమ్మ పాటలతో హోరెత్తనున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలంతా ఆడి పాడి గౌరమ్మను పూజించనున్నారు. నేటి నుంచి దసరా వరకు వేడుకలకు వేదిక కానున్నాయి. బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లుబతుకమ్మ పండుగ కోసం ప్రభుత్వ అధికార యంత్రం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు ఆయా గ్రామాల్లో అధికారులు సిబ్బంది బతుకమ్మ ఘాట్ల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలోని బతుకమ్మ ఘాటు వద్ద ఉన్న నీటిని నింపుతున్నారు. అలాగే మొరం పోయించి చదును చేయించే ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేందుకు సన ్నద్ధమవుతున్నారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు వద్ద అలాగే ఇతర చోట్ల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో అధికారుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# గల్ఫ్ వేటలో ఆగిన గుండె

గోరంటాలలో విషాద ఛాయలు

*గంభీరావు పేట,ప్రభాతవార్త:*



గంపెడు ఆశతో గల్ఫ్ కు వెళ్లే క్రమంలో ఇంటర్వ్యూ కి వెళ్లిన ఒక యువకుడి గుండె ఆగింది. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన సంఘం ప్రశాంత్ యువకుడు శనివారము గుండెపోటుతో మృతి చెందాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఇంటర్వ్యూ కై శుక్రవారం ఇంటి నుండి వెళ్లిన ప్రశాంత్ తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని నల్లగొండ గ్రామ సమీపంలో ప్రశాంత్ గుండెపోటు రావడంతో అక్కడున్న స్థానికులు వెంటనే కొడిమ్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రశాంత్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. మృతుడికి భార్య , ఏడాది కుమారుడు ఉన్నాడు. జీవన ఉపాధికై ఎన్నో ఆశలతో గల్ఫ్ దేశం వెళ్దామని ఇంటర్వ్యూ కు వెళ్లిన ప్రశాంత్ ఆశలు తీరకుండానే మృతి చెందడం కుటుంబ సభ్యులు బోరున విలపించారు. విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కొమిరిశెట్టి లక్ష్మణ్ లు మృత దేహం వద్దకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# సెప్టెంబర్ 23 లోపు ఎస్.ఐ.ఆర్ సన్నదత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

*సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త :*



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నద్ధత పనులు ఈనెల 23 లోపు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో సరి చేసుకోవాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఎస్.ఐ.ఆర్ సన్నద్ధత రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్ సంబంధించి రిపోర్టు సెప్టెంబర్ 23 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత ఓటర్ జాబితా, 2002 ఎస్.ఐ.ఆర్ లో ఉన్న ఓటర్ల కామన్ డెటాతో కెటగిరి ఏ, 2002 ఎస్.ఐ.ఆర్ లో నమోదు కాకుండా 1987 కంటే ముందు జన్మించిన ఓటర్లతో కేటగిరి బి, పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించి బూత్ స్థాయి అధికారులు రిపోర్టును సెప్టెంబర్ 23 లోపు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ రెవిన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు రాధాబాయి ,అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా మోడీ కానుక

*గంభీరావు పేట, ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగా ప్రధాని మోడీ పంపిణీ చేసే సైకిళ్ళు ఉపయోగపడతాయని జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి అన్నారు. ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని శనివారము గంభీరావుపేట మండలం కొత్తపల్లి, నాగం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిల్లు పంపిణీ చేశారు. కొత్తపల్లి పాఠశాల నందు 75 సైకిళ్ళు, నాగం పేట పాఠశాల యందు 35 సైకిల్లు విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సైకిల్లు పంపిణీ చేయడం ద్వారా దూర ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సమయం ఆదా కావడంతో పాటు నిర్ణీత సమయంలోపు పాఠశాలకు చేరుకొని శ్రద్ధగా చదువుకునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు గిఫ్టుగా ఏ విధంగా అయితే సైకిళ్ళు పంపిణీ చేస్తున్నాము అదేవిధంగా విద్యార్థులు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి రిటర్న్ గిఫ్ట్ ఇయ్యాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు, బాల ఎల్లయ్య, మండల శాఖ అధ్యక్షుడు కోడె రమేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు అక్కపల్లి నవీన్ రెడ్డి, ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు విగ్నేష్, మల్లేష్ యాదవ్, డాక్టర్ గణేష్ రెడ్డి, ఎలేందర్, సీనియర్ నాయకులు గంట అశోక్, రాజిరెడ్డి, రాజేందర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, సర్వోత్తమ్ లతోపాటు స్థానిక నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

*గంభీరావు పేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ౖ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి అలంకరించారు. అనంతరం స్థానిక నమాజ్ చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకలు పురస్కరించుకొని విద్యార్థుల ఆటపాట పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందంతోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దారి పొడవునా బతుకమ్మ పాటల కోలాటాలతో విద్యార్థినిలు తరలి వెళ్లారు.




# ఎస్సీ స్టడి సర్కిల్ లో కొచింగ్ తరగతులు పున:ప్రారంభించాలి

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో కోచింగ్ తరగతులను పున:ప్రారంభించాలని భీమ్ ఆర్మీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూలు శాఖ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లాలో ని నిరుద్యోగ యువతకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాల ఫలితంగా స్టడీ సర్కిల్ ఏర్పడిందని అన్నారు. స్టడీ సర్కిల్లో గత నోటిఫికేషన్ కొరకు తరగతులు ప్రారంభించిన మళ్లీ నిలిపివేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ని పేద బడుగు బలహీన వర్గాల నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని కోచింగ్ తరగతులను మళ్ళీ ప్రారంభించాలని కోరారు . గవర్నమెంట్ జాబ్ పొందాలంటే కోచింగ్ తప్పనిసరి ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు లక్షల రూపాయలతో కోచింగ్ ఇస్తున్నారని అలాంటి పరిస్థితుల్లో జిల్లాలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు లక్షల్లో ఉన్న పిజులు కట్టలేక ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేయడమే మానేశారని అన్నారు . ఈ కార్యక్రమం లో నాయకులు మధు,రంజిత్ ,సాయి, అజయ్ ,అరుణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరం

*గంభీరావు పేట, ప్రభాతవార్త*

:గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా శనివారము మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, రక్తహీనత, మాతా శిశు సంరక్షణ, కంటి, బిపి, షుగర్ మరియు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రముఖ నేపరాలజిస్ట్ డాక్టర్ నాగార్జున, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ రమేష్ లతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములో కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తు పనులకు సత్వరమే అంచనాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులనుఆదేశించారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయా గ్రామాల్లో దెబ్బ తిన్న రోడ్లను శనివారం పరిశీలించారు.మండలములోని నారెడ్డిపల్లె,తాళ్లపల్లి,ముస్కానిపేట,సిరికొండ గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు.ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోరగా,కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించారు.సిరికొండ గ్రామంలో అసైన్డ్ భూములను 45 మంది ఎస్సీలకు నివేశన స్థలాలుగా కేటాయిస్తే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొనగా,అందుకు కలెక్టర్ అంగీకరించారు.ఈపర్యటనలో మండల తహసీల్దార్ ఫారుఖ్, ఎంపీడీవో శశికళ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్,పసుల వెంకటి,కోలపురి అంత గిరి,రజనీకాంత్,వీరేశం, వెంకటరెడ్డి,తీగల పుష్పలత, జ్యోతి,విజయగౌడ్,రాజు,అమర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచి నాణ్యతతో నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలో శనివారం 5వ వార్డు, 11వ వార్డు ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల మెప్మా ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 400చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు. పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు



చేసిందని లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని ఎప్పటికప్పుడు పంపాలన్నారు. అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్టు అందించాలన్నారు. టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు ఆఫీసర్, క్లస్టర్ ఆఫీసర్, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# జాగృతి విద్యా విహార్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణం విద్యానగర్ లోని జాగృతి విద్య విహార్ హైస్కూల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దల అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు మహిళలు, చిన్న పిల్లలు ఒక చోట బతుకమ్మలు పెట్టి వాటి చుట్టు వాలయాకరంగా పాటలు పాడుకుంటూ తిరిగి నిమజ్జనం చేస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మగా ఆడుతారు. అయితే ఆదివారం నుండి స్కూల్లకు పండుగ సెలవులు ఉండడంతో శనివారం జాగృతి విద్యా విహార్ యాజమాన్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి పెద్దగా తయారు చేసిన బతుకమ్మను పేర్చి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా



పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. డీజే పాటల నడుమ కోలాటలు ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు. తదనంతరం బతుకమ్మను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జంగిలి రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ జంగిలి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో
# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల లో బి ఎస్ సి, బి కాం సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకల అనందోత్సాహల మధ్య జరిగాయి. ఈ సందర్బంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఎదో ఒక టాలెంట్ ఉంటుందని దానిని గుర్తించి విద్యార్థులను ప్రోత్సాహించడం లో ఎన్ ఎస్ వి కళాశాల ముందు ఉంటుందని. ఇప్పటి జనరేషన్ విద్యార్థుల చాలా అదృష్టవంతులు అని వారికి సోషల్ మీడియా ద్వారా అవసరం అయిన విజ్ఞానం అరచేతిలో అందుబాటులో ఉంటుందని విద్యార్థులు దానిలోని మంచి విషయాలను స్వీకరించాలని, కానీ దురదృష్టవశత్తు విద్యార్థులు సోషల్ మీడియా చేతిలో బందీలు అయి



అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తున్నారని అలా మన విద్యార్థులు ఉండకూడదని తెలిపారు.. తధానంతరం గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.. ఈ కార్యక్రమం లో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండంట్ ముసిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్లు మునిందర్ రెడ్డి మల్లికార్జున్ లు, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచాలని కార్యదర్శులకు వినతి అందజేత

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండల రూరల్ జాబితాపూర్, లక్ష్మీ మ్రపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలవాల లక్ష మ్రణ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ నాయకులు చేయూత పెన్షన్ దారుల తో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నక్క సతీష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెన్షన్లు పెంచుతానని చెప్పిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. 55 లక్షల మంది చేయూత పింఛన్ దారుల ఓట్ల కోసం పింఛన్ పెంచుతామని మాట ఇచ్చి



ఓట్లతో అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వృద్ధులు వితంతువులు వికలాంగులు మోసం చేస్తున్నాడని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలని పింఛన్ పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛన్ దారుల పింఛన్ పెంపు కోసం భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ సారధ్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమని స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నీలం నరసయ్య పెన్షన్ దారులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ స్కూల్‌కి ఎల్ జి ఇంటరాక్టివ్
# డిజిటల్ బోర్డును విరాళంగా ఇచ్చిన ఐడిబిఐ బ్యాంక్

**జగిత్యాల ,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల ఐడిబిఐ బ్యాంకు జగిత్యాల శాఖ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద జగిత్యాల రూరల్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు 75 అంగుళాల ఎల్ జి ఇంటరాక్టివ్ డిజిటల్ బోర్డును విరాళంగా ఇవ్వడం జరిగింది ఉపాధ్యాయులు విద్యార్థులు ఐడిబిఐ బ్యాంకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# జగిత్యాల వార్త



# జ్యోతి హై స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**





జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పూలతో తయారైన అందమైన బతుకమ్మలు పాఠశాల ఆవరణలో పరుచుకుని పూల వర్షం కురిపించగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సాంప్ర దాయ గీతాలు పాడుతూ నృత్యం చేశారు. పాఠశాల డైరెక్టర్ హరి చరణ్ రావు మాట్లా డుతూ బతుకమ్మ పండుగ తెలంగాణకు గర్వకారణం అన్నారు. పండుగ పిల్లల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం, విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకను ఏర్పాటు చేశామని తెలిపారుపండుగ వాతావరణం పాఠశాలలో అందరికీ సాంస్కృతిక ఆనందాన్ని పంచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, మోనికరావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 14 చెస్ పోటీలకు ఎంపికైన
# తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని కృష్ణ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న పేరాల కృష్ణక శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ (స్కూల్ ఫెడరేషన్ గేమ్స్) అండర్ 14 చెస్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి పి. కృష్ణకను తండ్రి రాంప్రసాద్ ను శనివారం రోజున ప్రిన్సిపల్ సరితా దేవి వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో
# ఘనంగా స్వాగతోత్సవము

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ద్వితీయ సంవత్సర విద్యార్థినులు విరూపాక్షి గార్డెన్స్‌లో ఘనంగా స్వాగ తోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సర వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించిన బాలికలకు కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సుద్ మెడల్స్ తో పాటు బహుమతులను అందించారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో నూతనంగా కళాశాలలో ప్రవేశపెడుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, అధ్యాపకుల సహాయంతో అభివృద్ధిని సాధించాలని విద్యార్థినులకు ప్రిన్సిపల్ సూచించారు. ఈ సందర్భంగా బాలికలు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# బధిరులకు మరిన్ని నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వాలి

## కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

బధిర విద్యార్థుల్లో మంచి ప్రతిభ ఉందని, వారికి చేయూతనిస్తూ మరిన్ని నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం, అక్షయ ఆకృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ సైన్ లాంగ్వేజి పై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆసక్తి గల ఇతర వర్గాల వారికి రెండవ దశ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. కోర్స్ పూర్తి చేసుకున్న వారికి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ బధిర విద్యార్థుల్లో ఇప్పటికే చేతి కళల్లో గొప్ప ప్రతిభ ఉందన్నారు. వారికీ ఆర్ట్ క్రాఫ్ట్, బుక్ బైండింగ్, ఫోటో పెయింట్ వంటి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తే భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. ఇందుకోసం ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఉన్నతాధికారులు సైన్ లాంగ్వేజీ నేర్చుకునేందుకు ఆన్లైన్ శిక్షణ తరగతులు ప్రవేశ పెట్టే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. అంధుల పాఠశాల విద్యార్థులు ఆలపిస్తున్న గేయాల చిత్రికరణలో బధిర విద్యార్థులు కూడా పాల్గొని సైన్ లాంగ్వేజిలో వారు కూడా పాడేందుకు అవసరమైన శిక్షణ, అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ట్రైన్ లాంగ్వేజ్ శిక్షణ ఇస్తున్న అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ఇన్స్ట్రక్టర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ కమల, అక్షయ ఆకృతి ఇన్స్ట్రక్టర్లు శైలజ, ధరణి, పర్సిస్, మణి పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లను బహూకరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల పరిపూర్ణంగా అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ లో ఏర్పాటు చేసినటువంటి వ్యాసరచన పోటీల విజేతల అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..నేటి సమాజంలో కాలుష్యం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాలుష్యం వలన భావితరాలకు ఉపయోగపడే అటువంటి వనరులు తరిగిపోవడం భయాందోళనకు గురి చేసే విషయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని సంరక్షించాలని, చర్యలను పాటించి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని తెలిపారు. బీఎస్ఎ హర్క్యులస్ కంపెనీ వారితో సంయుక్తంగా నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.ఋషిగ్న బాలికల విభాగంలో, బాలుర విభాగంలో జి. రుషికేష్ అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకొని సైకిళ్లను గెలుచుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిఎస్ఏ హర్క్యులస్ కంపెనీ ప్రతినిది శంకర్,జాన్,పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవతి,ఆర్విన్ ట్రీలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా శనివారం నిర్వహించారు. రకరకాల పూలను సేకరించి తరగతుల వారీగా విద్యార్థులు బతుకమ్మలను తయారుచేశారు. పాఠశాల ఛైర్మన్ బి. రమణ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలను కొనసాగించారు. జమ్మి చెట్టు,పాలపిట్ట గొప్పతనం గురించి వివరించే మహాభారత ఘట్టం ఆయన వివరించారు.

## వెల్దిలో విద్యార్థుల మానవహారం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెల్ది గ్రామంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు మానవహారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త పై, మొక్కల పెంపకాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులు పాఠశాల నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తేనే ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేకొండలో విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామం లో ట్రాన్స్ కో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం రోజున పొలం బాట పట్టారు. ఇందులో భాగంగా రైతులకు విద్యుత్ వాడకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈ ఉపేందర్, ఏఈ ప్రకాశం గార్లు పొలం బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉపయోగించే స్టార్టర్ డబ్బాలు ప్లాస్టిక్ వాటినే వాడాలని, నీటిని తోడే నాణ్యమైన ఐఎస్ఐ మార్కు కలిగిన మోటార్లను మాత్రమే వాడాలని, విద్యుత్ ఆదాకు తప్పనిసరిగా కేపాసీటర్లు బిగించాలని, ట్రాన్స్ ఫార్మార్ల వద్ద నిరక్ష్యం, అజాగ్రత్త వహించరాదని, సంబంధిత అధికారులు లేదా సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే రైతులు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రేకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు సైతం విద్యుత్ వాడకం, ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ రమేష్, అసిస్టెంట్ లైన్ మెన్ శ్రీధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలఎల్లయ్యపల్లిలో బతుకమ్మ సంబరాలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ తోపాటు ముందస్తుగా బతకమ్మ పండగ సంబరాలు జరిపారు స్కూల్ టీచర్ సుమలత కు మండల స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు రావడంతో టీచర్ ను మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ సన్మానించినారు అదేవిధంగా స్కూలుకు ఇటీవల కాలంలో స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే సహకారంతో నాలుగు లక్షల 50 వేల తో పూర్తిచేసిన మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ను సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ పాఠశాల ఉపాధ్యాయురాలు సుమలత, రాయుళ్ల సుష్మ, అంగన్వాడి ఆయా మోనిక అనేవేణ లత శ్రీవిద్య లక్ష్మి మ మధురమ్మ కనకమ్మ రాధ మనవైన లక్ష్మి తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అచీవర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయినిలు రంగురంగుల పూలను బతుకమ్మగా పేర్చి బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మ, దసరా విశిష్టతను పాటలు, ఉపన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణా ప్రతీకకు చిహ్నామని, బతుకమ్మ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాల లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మానకొండూరు, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకల సందర్భంగా శనివారం ముందస్తుగా స్కూల్ కరస్పాండెంట్ దుంపటి అంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, కోలాటాలతో నృత్యాలు చేపడుతూ, ఆటపాటలతో సంప్రదాయంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచంపల్లి కలసాన్స్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలం పోచంపల్లి గ్రామంలోని కలసాన్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు ఉపాధ్యాయినిలు, కోలటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ శ్రీకాంత్, అడ్మినిస్ట్రేటివ్ ఫాదర్ కిరణ్, ప్రిన్సిపల్ ఫాదర్ సిల్వదాస్, ఇంచార్జ్ రాకేష్, విశ్వ జ్యోతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్వాంటం కంప్యూటర్ లతో ఉజ్వల భవిష్యత్తు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

క్వాంటం కంప్యూటర్ లతో సమస్యల సాధన మరింత సులభము అవుతుందని బెంగళూరుకు చెందిన పిఈఎస్ యూనివర్సిటి ప్రొఫెసర్ డాక్టర్ కే. రాఘవేంద్ర రావు అన్నారు. శనివారం కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అధ్యక్షతన జరిగిన ఒక రోజు ఇంట్రడక్షన్ టు క్వాంటం కంప్యూటింగ్



కార్యశాలలో ముఖ్య శిక్షకుడిగా రాఘవేంద్ర రావు హాజరై మాట్లాడుతూ... క్వాంటం కంప్యూటింగ్ లో ప్రపంచవ్యాప్తంగా పలు పరిశోధనలు జరుగుతున్నాయని, భారత దేశంలో కూడా క్వాంటం కంప్యూటింగ్ పరిశోధన జరుగుతున్నాయని తెలిపారు. బెంగళూరుకు చెందిన క్యూ పై ఏఐ అనే సంస్థ క్వాంటం కంప్యూటర్ ను తయారు చేసినదని, ఇది గొప్ప ఫలితం అని అన్నారు. క్వాంటం కంప్యూటర్ లో భౌతిక శాస్త్ర సూత్రాలు, గణిత శాస్త్ర సూత్రాలు ఉంటాయని, క్వాంటం కంప్యూటింగ్ ను సులభముగా అర్థం చేసుకోవచ్చని అన్నారు. కార్యశాలలో స్టార్ రిచార్డ్ ప్రయోగాన్ని, ఫోర్ మెన్ సిద్ధాంతాన్ని, ఫెలిక్స్ బ్లాక్ స్పేర్, మొదలగు ప్రాథమిక సూత్రాలను వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ లో క్వాంటం కంప్యూటర్ అనే విషయాలను బోధిస్తున్నామని, ఇందుకు సంబంధించిన విషయాలను నేర్చుకునేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యశాల సమన్వయకర్త ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) తెలంగాణ అధ్యక్షుడు కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ ఐఏపిటి ఇటువంటి కార్యశాల నిర్వహించుటకు ప్రోత్సహిస్తున్నదని, ఈ కార్యశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, అధ్యాపకులు శిక్షణ పొందారని వివరించారు. ఈ కార్యాశాలలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు త్వరలో డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు

### గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరి కిషన్

కమలాపూర్, ప్రభాత వార్త:

నిరుపేదలకు త్వరలో డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు జరుగుతుందని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరి కిషన్ తెలిపారు. కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరి కిషన్ పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరికిషన్ మాట్లాడుతూ... బేస్‌మెంట్ పూర్తి చేసి అప్‌లో అప్లోడ్ చేసిన తర్వాత లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా లబ్ధిదారులు నిర్మించుకున్న నిర్మాణ దశలను అప్ లో అప్‌లోడ్ చేసిన తర్వాత ప్రతి సోమవారం ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. అదే విధంగా కమలాపూర్, గూడూరు, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులందరూ సకాలంలో స్పందించి, సహకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మండలంలో ఉన్నతమైన ప్రగతిలో ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఈ రవీందర్, హౌసింగ్ ఏఈ హరిహరన్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు-- ఏసిపి మాధవి

వీణవంక, ప్రభాత వార్త:

ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఏసిపి వి. మాధవి అన్నారు. శనివారం కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి ల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ జరిగింది. ఈ సందర్భంగా ఎనిమిది ఎస్ఐ లు, 50 మంది పోలీస్ ఆ గ్రామాన్ని



తెల్లవారుజామున దిగ్బంధం చేసి ఎలాంటి పత్రాలు లేని 22 ట్రాక్టర్లు, 18 ద్విచక్రవాహనాలను అదుపులోకి తీసుకొని వాహన యజమానులకు జరిమానా విధించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగివుండాలని అతి వేగంగా వాహనాలు నడుపకూడదని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇదిలా ఉండగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో గొడవలకు తావివ్వరాదన్నారు.

**-- సైబర్ నేరాల పై...**

నేడు చిన్న పిల్లల నుండి పెద్దల వరకు సెల్ ఫోన్లు వాడుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని, లేనట్లయితే పూర్తి వివరాలు దొంగిలించి ఖాతాల్లోని డబ్బులు కొట్టేస్తారని, అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**-- మహిళల అఘాయిత్యాలపై...**

హైస్కూల్ విద్యను, కాలేజీ విద్య వరకు చదుతున్న మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యగా పోక్సో క్రింద కేసు నమోదు చేయడంతో ఇద్దరి జీవితాలు నాశనముతాయని, అంతేకాకుండా గంజాయి లాంటి మత్తు పదార్థాలను 20 సంవత్సరాల లోపు యువకులు త్రాగి జీవితాలను సర్వనాశనం చేసుకొంటున్నారని, అందుకని తల్లిదండ్రులు వారి నడవడిక పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

**-- ఆన్‌లైన్ గేమింగ్ పై...**

గ్రామాల్లో యువకులు ఈజీ గా డబ్బులు సంపాదించాలని ఆన్‌లైన్ గేమింగ్ లకు అలవాటు పడి డబ్బులు దొరకని నాడు దొంగతనాలకు పాడుతున్నారని, దీంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. గ్రామంలో మీ సమస్యలుంటే మా దృష్టికి తీసుకవస్తే చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు క్రాంతి కుమార్, సతీష్, తిరుపతి, రాధాకృష్ణ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వర్టు పై బార్కేడ్లలను ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటిలోని కొత్తపల్లి - ధర్మారం గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రహదారి పై గల కల్వర్టు వద్ద అనేకసార్లు ప్రమాదాలు జరిగి చాలా మంది గాయపడ్డారు. ఈ విషయమై గతంలో అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి చాలాసార్లు తీసుకువెళ్లినప్పటికి సమస్య పరిష్కారం కాలేదని కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ తెలిపారు. ఇదే కల్వర్టులో శనివారం ఉదయం ఒక బైక్ ప్రమాదవశాత్తు కల్వర్టులో పడిపోగా తీసిన వీడియోలు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి పంపించి తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని కోరగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఈ కల్వర్టు వద్ద ప్రమాదాలు జరగకుండా రక్షణ ఏర్పాట్లు తక్షణమే చేపట్టారని వారికి కొత్తపల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రవీందర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ ప్రజల తరపున ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



## వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలి..

### మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నిరుపేదలు, వీధి వ్యాపారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మెప్మా యండి ఆధేశాల మేరకు శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులను గుర్తించి, వారిని ఆర్థికంగా



ఎదిగాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని టీస్టాల్, పూల బండ్లు, కుండల తయారీ దారులను గుర్తించి వీరికి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పిఎంస్వానిధి నుండి మొదటి ట్రెంచ్ 15,000, రెండోవ ట్రెంచ్ 25,000, మూడో ట్రెంచ్ 50,000 ఇలా లోన్ రూపేన తీసుకుని వారు ఆర్థికంగా ఎదిగి, చిన్న చిన్న వ్యాపారాల నుండి వారి పెద్ద షాపులు తీసుకుని వ్యాపారం చేసే స్థాయికి ఎదగాలన్నారు. వీధి వ్యాపారులు ఎప్పటికప్పుడు లోన్ తీసుకుని సక్రమంగా చెల్లిస్తే బ్యాంకు మేనేజర్లు లోన్ అందిస్తారని, ఎటువంటి సిఫారసు లేకుండా వారిని ఆర్థికంగా ఎదుగేందుకు వారు కృషి చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని నిజమైన వీధి వ్యాపారులు లోన్ తీసుకుని, వారు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాషా, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, దేవేంద్ర, విజయ, సరళ, మాలతి, అబేధాబాను, రజిత, విజయలక్ష్మి, అనూష, పద్మ, శారద, స్వరూప, సంధ్య, సృజన, శ్రీదేవి, సరితలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు పెన్షన్ పెంపు పై డిమాండ్

### -- కమలాపూర్ జిపిలో వినతి పత్రం అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఒక కార్యక్రమం జరిగింది. వికలాంగులకు నెలకు రూ. 6000, చేయూత పెన్షన్ దారులకు నెలకు రూ. 4000 పెన్షన్ ను పెంచి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా జరిగింది. కమలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. వికలాంగులు, చేయూత పెన్షన్ పొందేవారి సంక్షేమం కోసం పెన్షన్ మొత్తాలను పెంచాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు శనిగరపు జనార్ధన్, విహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తాడే రాజు, గ్రామ అధ్యక్షురాలు గొట్టే రమ్య, కార్యవర్గ సభ్యులు దేవరాజు చిన్న రాజయ్య, స్వరూప, సముద్రాల వీరస్వామి, దేవరాజు చిన్న సమ్మయ్య, సముద్రాల రాజేందర్, ఎగితే చంద్రకళ, చేరాల వెంకటపతి, కిన్నెర జయమ్మ, సముద్రాల సుమలత, ఎగితే సమ్మయ్య, బుర్రి సారయ్య, షేక్ హుస్సేన్, గండి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



# రామన్న పండుగలకు తగిన ఏర్పాట్లు చేయాలి

## అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

బతుకమ్మ, విజయ దశమి పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బందితో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ఆడే ప్రాంతాలను ముందుగా గుర్తించి పరిశుభ్రం చేయించాలని అన్నారు. బతుకమ్మ ఆడిన మరుసటి రోజు ఉదయమే ఆకులు, పూలను కంపోస్ట్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వార్డు అధికారులు అందించిన వివరాల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో రోడ్లపై గతుకులు , గుంతలు పూడ్చడం , తవ్వకాలు జరిగిన చోట పునరుద్దరణ చేపట్టడం లైటింగ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి వంతెన వద్ద కూడా విగ్రహాల నిమజ్జనం సాఫీగా జరగడానికి తగిన లైటింగ్ , ప్లాట్ ఫార్మ్‌ల ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ స్టేడియం లో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షి ంచాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్ రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , అల్లూరు ఆరోగ్య కేంద్రం వైద్యులు దీవెన,శ్రావణ్ , వార్డు అధికారి సా హిత్య , స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టన్సీ ప్రతినిధులు శివ కృష్ణ, కరుణాకర్ , మహేంద్ర , సానిటరీ జవాన్ సారయ్య, ఆర్పిలు నాగమణి, రమ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ బ్రాండ్ అంబాసిడర్ అంజన్ కుమార్ , నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎమ్మెల్సీ తానిపర్తిని పరామర్శించిన మాజీ సర్పంచ్‌లు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావు తల్లి తానిపర్తి ప్రేమలత శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందగా సుల్తానాబాద్ మండలానికి చెందిన మాజీ సర్పంచ్ లు హైదరాబాదులోని ఎమ్మెల్సీ భాను ప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి వారి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్సీ తల్లి అంత్యక్రియలు జరగనున్నాయి. ఎమ్మెల్సీని పరామర్శించిన వారిలో మాజీ సర్పంచులు జూపల్లి రాజేశ్వర రావు, బల్మూరు వెంకటరమణారావు, నామిని రాజిరెడ్డి, గుండ మురళి, అరుకుటి ఫకీర్ యాదవ్, బుచ్చిరెడ్డి, ఎర్రబెల్లి పురుషోత్తంరావు ఉన్నారు.

## పిట్టలఎల్లయ్యపల్లిలో బతుకమ్మ సంబరాలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ తోపాటు ముందస్తుగా బతకమ్మ



పండగ సంబరాలు జరిపారు స్కూల్ టీచర్ సుమలత కు మండల స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు రావడంతో టీచర్ ను మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ సన్మానించినారు అదేవిధంగా స్కూలుకు ఇటీవల కాలంలో స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే సహకారంతో నాలుగు లక్షల 50 వేల తో పూర్తిచేసిన మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ను సన్మానం చేశారు ముందస్తు బతుకమ్మ సంబరాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ పాఠశాల ఉపాధ్యాయురాలు సుమలత, రాయుళ్ల సుష్మ, అంగన్వాడి ఆయా మోనిక అనేవేణ లత శ్రీవిద్య లక్షి ్మ మధురమ్మ కనకమ్మ రాధ మనవైన లక్ష్మి తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని కదంబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్‌రావు ప్రారంభించారు. గ్రామంలోని రైతులకు చెందిన వివిధ పశువులను పరీక్షించిన పశువైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన టీకాలు వేసి మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అప్పాల తిరుమల, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మనోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ముద్దసాని సురేష్ రెడ్డి, బండి రాజకుమార్, కోడం రవి, గోస్కుల కొమురయ్య, ఉష్కల మల్లయ్య, గోస్కుల లక్ష ్మయ్య, గోస్కుల ఐలయ్య, రాజయ్య రైతులు పాల్గొన్నారు.

## రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించాల్సిందే

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించాల్సిందేనని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్టు క్యాసువల్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ రామగుండం డిపో కమిటీ 2వ మహాసభ ఎండి.యాసిన్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు మాట్లాడుతూ బోనస్, పండుగ, జాతీయ సెలవులు, జీవో ప్రకారంగా వేతనాలు అమలు కోసం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు అందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, రామగుండం ఎన్టీపీసీ ఏరియా కమిటీ కన్వీనర్ జి.లక్ష్మారెడ్డి, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, ఉపాధ్యక్షులు యాసిన్, కోశాధికారి కె.తిరుపతి, నాయకులు సరళ, జ్యోతి, ప్రదీప్, బాలు నాయక్, సతీష్, రాజు, రేణుక తదితరులున్నారు.

## శ్రీ సరస్వతి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సరస్వతి విద్యాలయంలో పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.. విద్యార్థినిలు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలలో రంగు రంగు పూలతో బతు కమ్మలు పేర్చి బతుకమ్మలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, బతుకమ్మ పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆటపాటలతో విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో సందడి చేశారు. అనంతరం రావణ దహనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.



## బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నాం

సంక్షేమ వసతిగృహాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొంకటి లింగమూర్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో సరఫరా చేసిన సర కుల బిల్లులు రాక చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బం దులు పడుతున్నామని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యుడు, నాన్ వెజ్ సరఫరా దారుడు కొంకటి లింగమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో సామాన్లు సరఫరా చేయడానికి కొందరు కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి, మరికొందరు భార్య పిల్లలపై ఉన్న బంగారాన్ని కుద పెట్టి వసతి గృహాల్లోని పిల్లల కడుపు నింపుతున్నామని వాపోయారు. క్యాటరింగ్, నాన్ వెజ్, కూరగాయలు సరఫరాదారులకు 5 నెలలుగా బిల్లులు పెండిరగ్‌లో ఉన్నాయని తెలిపారు. మంత్రులు, అధికారుల దృష్టికి ఈ విషయంపై తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ పూట సరఫరా చేసే కాంట్రాక్టర్ల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణమే పెండిరగ్ బిల్లులు ఇవ్వాలని, లేకపోతే దసరా సెలవుల తరవాత సరుకుల సరఫరా నిలిపివేస్తామని ప్రకటించారు.

## సిఎంకు ఎఐటియుసి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ ఫ్లోర్ లీడర్ కూనమనేని సాంబశివ రావు ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల సమస్యలపై సిఎంకు వినతి అంద జేశారు. సింగరేణి సాధించిన లాభాలను వెల్లడిరచి, కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ ప్రసవం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ ప్రసవం అయినట్లు మండల వైద్యాధికారి కీర్తన తెలిపారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన జక్కుల గౌతమి బాబుకు జన్మనిచ్చారని తెలిపారు బాబు 2. 75 కిలోలు ఉండి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ కీర్తన మాట్లాడుతూ మండలంలోని గర్భిణీ స్త్రీలు చొప్పదండి పట్టణంలోని ఆసుపత్రి వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు బీపీ షుగర్ ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మందులను తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎం వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి జాకీర్ హుస్సేన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

### సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణలో జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి డైరెక్టర్ స్వప్న అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు ఎనలేని గుర్తింపు ఉందని తీరక్క పూలతో జరుపుకునే ఈ పండుగ మహిళలకు ఎంతో మక్కువ అని అన్నారు భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి సుఖ భాగ్యాలను కోరుకుంటారని అన్నారు మన సంస్కృతి పండుగలు సాంప్రదాయాలు భావితరాలకు అందించాలని లక్ష్యంతోనే తమ సిద్ధార్థ విద్యా సంస్థలలోని విద్యార్థులకు ఈ పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

### ఫాదర్ నాగోతు వినోద్ కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త,** సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించి మన తెలంగాణ పండగలను ప్రపంచానికి చాటి చెప్పాలని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో విద్యార్థులతో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని మహిళలకు ఈ పండుగ ఎంతో ఇష్టమైనదని అన్నారు గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మహిళా సోదరీమణులు కోరుకుంటారని పేర్కొన్నారు ఈ సంస్కృతులు విద్యార్థి దశ నుండి అందించాలని లక్ష్యంతోనే తమ సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు అనంతరం పాఠశాలలో కూడా బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## విద్యా సంస్థలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాత వార్త, చొప్పదండి పట్టణంతోపాటు పలు గ్రామాలలో ఉన్న విద్యా సంస్థలలో బతుకమ్మ పండగలను అంగరంగ వైభవంగా నిర్వహించారు గీత విద్యాలయం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లిటిల్ ఐలాండ్ వీణా దరి ఉన్నత పాఠశాల ఆకాష్ పబ్లిక్ స్కూల్ గిర్వాణి విద్యాలయం ఎక్స్లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత



పాఠశాల ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర విద్యాసంస్థలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి జంగం శ్రీనివాస్ కరస్పాండెంట్లు ఆనంద రెడ్డి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి లింగారావు కడారి రవికుమార్ కునమల్ల దేవానంద్ ఓడ్నాల స్వప్న కొండ గంగయ్య మేడి శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ వితరణ

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ దంపతులకు ఫోన్ చేసి మాట్లాడగానే రేవెల్లి, పెద్దకుర్మపల్లి పాఠశాల విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు అందజేశారు. భవిష్యత్తులోనూ పాఠశాలకు తగు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ భావి భారత పౌరులకు సహకారం అందించడం అంటే దేశ భవిష్యత్తుకు ఉన్నత మార్గాన్ని నిర్మించడమే అన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు సిరిపురం ఆనందం మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేసిన మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్.ఎం. సి చైర్మెన్ ఇరుగురాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం లభ్యం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో చిట్యాలపల్లికి వెళ్లే ఎస్సా రెస్పీకాలువ వంతెన వద్ద రేవెల్లి నుండి ఎస్సా రెస్పీ కాలువలో కొట్టుకువస్తున్న జగిత్యాల పట్టణంలోని తులసినగర్ కుచెందిన ఆవారి అమరేందర్ (55) మృతదేహాన్ని స్థానికులు గుర్తుతెలియని మృతదేహంగా పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న చొప్పదండి పోలీసులు మృతుని జేబులు తనిఖీ చెయ్యగా అందులో పర్స్ ఫోన్ ద్వార అతని ఆచూకి తెలుసుకొనగా జగిత్యాల వాసిగా గుర్తుంచి వారి కుటుంబసభ్యులకి సమాచారం ఇవ్వగా , మృతుడు నిన్న మధ్యాహ్నం ఇంట్లో నుండి వెళ్లిపోగా శనివారంజగిత్యాల పట్టణ పీఎస్ లో పిర్యాదు చేశామని చెప్పగా. మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పంపించి వారి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీసులు తేలిపారు. మృతుడు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్ట్అని తేలిపారు

# చొప్పదండి వార్త




## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నరేష్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన చెట్ పల్లి నరేష్ ని మల్యాల మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు, ఈ మేరకు మలయాళం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి నియామకం చేయగా,,. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతనం గా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నరేష్ కు నియామక పత్రాన్ని అందజేసే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల నియామకానికి జాబ్ మేళా

మల్యాల, ప్రభాతవార్త

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనకు ఈనెల 23న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఒక ప్రకటన కోరారు,ఎం ఎస్ ఎన్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదు సంస్థలో ప్రొడక్షన్ డిపార్ట్మెంట్లో ఒక 100 ఖాళీలు ఉన్నట్లు, ఇందుకోసం 2024 25 లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 1720 వీళ్ళ వయసుగల వారు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులని, ఎంపిక కాబడిన అభ్యర్థులు హైదరాబాదులో పనిచేయవలసి ఉంటుందని, వేతనం 17000, ఉంటుందని అంత కాకుండా వర్క్ చేసుకుంటూ డిగ్రీ చదవడానికిసంస్థ ద్వారా సహాయం చేయబడుతుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 23 ఉదయం 10:30కి కలెక్టరేట్లను జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం రూం నెంబర్218 రెండవ అంతస్తులలో అభ్యర్థి సంబంధించిన ధ్రువీకరణ పత్రలతో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 91546 79103 లో సంప్రదించాలన్నారు,

## నక్కల ఒర్రెపై వంతెన నిర్మించాలి

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త




మండలంలోని మల్యాల పోచంపల్లి గ్రామాల మధ్య ఉన్న నక్కల ఒర్రెపై వంతెన నిర్మించాలని మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ లు డిమాండ్ చేశారు. గ్రామస్తులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు గండిపడ్డ నక్కల ఒర్రెను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్యాల గ్రామ రైతుల వ్యవసాయ భూములు ఇటువైపే ఉన్నాయని, వర్షాకాల సమయంలో ఒర్రె దాటాలంటే రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దాటాల్సి వస్తోందని అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు చెప్పినా నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పోచంపల్లి నుండి ఓదెల మల్లిఖార్జున దేవస్థానం వరకు రూ.10కోట్లతో నిధులతో రోడ్డు మంజూరి చేయించారని అన్నారు. ఆరోడ్డు పనులు త్వరతి గతిన పూర్తి చేసి, నక్కల ఒర్రెపై వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు నిదానపురం దేవయ్య, కర్ణాకర్రావు, వేల్పుల సంపత్, కామిడి వెంకట్రెడ్డి, జక్కె విష్ణు, ఎరబాటి రవి, లెక్కల వేణుగోపాల్రెడ్డి, కల్లెపెల్లి సాగర్, రాపర్తి సుజాత, ధర్మల రవి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

**-పేదల పేద ప్రజల సంక్షేమం కోసమే పార్టీ మారిన**
**-సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్**

ప్రభాతవార్త కొనరావుపేట:



పేద ప్రజల సంక్షేమం కోసమే బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరాను. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లోపాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నాను. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్నాయి. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్‌తో కలిసి ముందుకు సాగుతానుఅని సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ అభివృద్ధిని ఓర్వలేక మా నాయకుడిని విమర్శించడం చెలిమెడ లక్ష్మీనరసింహారావుకు తగదు. వలస నాయకుడిగా ఉన్న ఆయనకు మండల ప్రజల సమస్యలపై అవగాహన లేదు అని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గొట్టె రుక్మిణి, మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్, యూత్ నాయకులు బుర్ర రవీందర్, మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్య, అజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, వెంకన్న, తిరుపతి యాదవ్, పెంతల శ్రీనివాస్, నాలుక సత్యం, బోయిని లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సంబరాల్లో విజేతలకు బహుమతులు

చందుర్తి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ పండగలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనే విధంగా లక్కీ డిప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పూల పండగ ఆడపడు చులందరికీ ఆరోగ్యమే ఆరాధ్యమైన పండగ అని. తెలంగాణలో ఈ పండుగకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. ప్రకృతి సిద్ధంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో వినూత్నంగా లక్కి డిప్ ను ఏర్పాటు చేశారు, ఈ డ్రాలో వచ్చిన ముగ్గురు మహిళ విజేతలకు పాఠశాల తరఫున చీరలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ ఉపాధ్యాయులు అనిత, కర్ర శ్రీధర్, బానోతు రాజు తదితరులు పాల్గొన్నారు. అలా మిగతా గ్రామాల్లో కూడా పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

## నాంపల్లి పాఠశాలలో బతుకమ్మతో ఉత్సవాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ గ్రామీణ మండలం నాంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక నిలిచే బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా గాజుల బతుకమ్మను తయారు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ ఆడి పాడారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వత్సల ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత, వినయ్ కుమార్, కమలాకర్ రెడ్డి, సన, శైలజ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలని పోలీస్టేషన్‌లో పిర్యాదు

రుద్రంగి ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17న నిర్వహించిన ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను అవమానించడన్నీ తీవ్రంగా ఖండించారు. ప్రోటో కాల్ పాటించకుండా అవమానించిన జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేసి ఇక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ సైరాన్ వేసుకొని వచ్చి జాతీయ గీతాన్ని అలాగే ఆది శ్రీనివాస్ ను అవమానించారని అన్నారు. ఆది శ్రీనివాస్ ఒక బీసీ బిడ్డ అయినందువల్లే జిల్లా కలెక్టర్ అవమానించారాని, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తి విషయంలో జిల్లా కలెక్టర్ గా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించక ప్రోటో కాల్ ఉల్లాగించడంపై!!కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తు, జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేస్తూ ఇక్కడి నుండి బదిలీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గండి అశోక్, ఇప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా బతకమ్మ సంబరాలు

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటలు కోలాటం బతుకమ్మ సంబరాలు బతుకమ్మ ఆవారాలపై ఎం ఈ ఓ మురళి నాయక్ విద్యార్థులు వివరించారు అనంతరం విద్యార్థులు బతుకమ్మ ఆటలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం మదన్ లాల్ సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు ఉన్నారు




## మల్యాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:






చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు, ఆదివారం నుండి ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు, రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చేన్నమనేని రాజేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు మమత ఉపాధ్యాయులు సోని, మానస, శోభారాణి, మానస, ఆదిత్య, సుస్మిత, శిరీష, అర్పం మానస తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవలో ఆర్ఎస్ఎస్

ఘనంగా శతాబ్ది ఉత్సవాలు

ప్రభాతవార్త కొనరావుపేట:



విజయ దశమికి దేశ సేవలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా ప్రాంత సహ సద్భావన ప్రముఖ్ గోనె భూమయ్య హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి సభ్యత్వ నమోదు ,ఐడి కార్డు లేకుండా, ఒక సంస్థను 100 ఏండ్లు దిగ్విజయంగా నడపడం అంటే మాటలు కాదు దాదాపు 85 లక్షల మంది స్వయం సేవకులు 40 లక్షల సంఘస్థాన్ శాఖలు నడుపుతూ ఎటువంటి అంతర్గత కలహాలకు తావు లేకుండా కొనసాగుతుంది ఆర్ఎస్ఎస్. ఈ సందర్భంలో భాగంగా కోనరావుపేట లో శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న యువకులకు, జాతీయ వాదులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే అక్టోబర్ నెలలో ఇంటింటా జనజగరణ, హిందూ సమ్మేళనాలు ఘనంగా నిర్వహించబోతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సహ శారీరక్ ప్రముఖ్ బొల్లు మల్లేశం, ఉపమండల ప్రముఖ్ భారత్ శర్మ, శాఖ కర్యవహ కస్తూరి రాజేందర్ ,యువకులు పాల్గొన్నారు.

# రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించండి

ఆర్డిఓకు మాజీ సర్పంచి కనవేన శ్రీనివాస్ వినతి

మంథని రూరల్ ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ విస్తరణలో భాగంగా రచ్చ పెల్లి గ్రామాన్ని సింగరేణి స్వాధీనం చేసుకొని పునరావాసం కింద నిర్మాణం చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆర్డిఓ సురేష్ కు మాజీ సర్పంచ్ వినతిపత్రం అందించారు. మాకు పునరావాసం కాలనీ కింద మంథని మండలంలోని బిట్టుపల్లి శివారులో 372/2 గల సర్వే నెంబర్లు 77 ఎకరాల 20 గుంటల భూమిని మా గ్రామానికి కేటాయించి హద్దులు పెట్టి గతంలో సింగరేణి సర్వే చేశారన్నారు. దానిలో 77.20 ఎకరాలలో గ్రామ పంచాయతీ భవనం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, పార్కు, కమ్యూనిటీ హాల్,టెంపుల్స్ ఖి ఇంటర్నల్ రోడ్స్, డ్రైనేజీస్, వాటర్ ట్యాంక్, పైప్ లైన్స్, సెగ్రిగేషన్ షెడ్,స్మశాన వాటిక, దోబీ ఘాట్,చెరువు.గ్రామంలో 572 మంది లబ్ధిదారులకు 242 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించారన్నారు. అంతేకాకుండా గ్రామంలో భవిష్యత్తు అవసరాల కోసం గ్రామ అభివృద్ధి కోసం కొంత ఖాళీ స్థలాన్ని 72 ఎకరాలు 20 గుంటల్లోనే కేటాయించడం జరిగినదనీ ఆయన తెలిపారు. మా గ్రామానికి కేటాయించిన 77 ఎకరాల



20 గుంటల భూమిలో పెద్దంపేట్ మంగళపల్లి గ్రామాలకు చెందిన వారికి కోర్టు నుండి ఆదేశాలు వచ్చినయని మా గ్రామానికి కేటాయించిన భూమిలో వారికి ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగినది కావున తమరు గతంలో మా గ్రామ అభివృద్ధి కోసం మా గ్రామానికి కేటాయించిన 77 ఎకరాల 20 గుంటల భూమి మా గ్రామ పంచాయతీకి సరెండర్ చేసి మా గ్రామంలోని భూ నిర్వాసితులు ఎవరికైనా కోర్టు నుండు గానీ ప్రభుత్వం నుండి గానీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు వస్తే మా గ్రామ నీకి చెందిన వారికీ మంజూరు చేపించి వారికె కేటాయించలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ గుర్రం సదానందం. మాజీ వార్డ్ మెంబెర్ సింగనవేన నాగరాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఎఐటియుసి కృషి

ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వైవి.రావు, మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని ఎల్లప్పుడూ ఎఐటియుసి కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి (గుర్తింపు సంఘం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివ రావుతో కలిసి శనివారం హైదరాబాద్‌లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వైవి.రావు, మడ్డి ఎల్లా గౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 2024 2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి, వాస్తవ లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, అదేవిధంగా స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి అనారోగ్యంతో బాధపడుతున్న



అందరిని ఆన్ ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర సమస్యలపై ముఖ్యమంత్రికి విన్నవించారని తెలిపారు. ఈ సమావేశంలో ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, జూపాక రాంచందర్, జిగురు రవీందర్, మందల రాంచంద్రారెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీను, గండి ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, బలుసు రవి, దాసరి శ్రీనివాస్, గొడిశల నరేశ్, కే.శ్రీనివాస రావు,డి.టి.రావు, క్రాంతి, గంగాధర్, అజీం పాషా, పెద్దెల్లి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోడూరి దీప్తి

జూలపల్లి,ప్రభాతవార్త:



ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి జిల్లా క్రీడల్లో ప్రతిభా చాటిన జూలపల్లి బాలికల పాఠశాల విద్యార్థిని,ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగినటువంటి వాలీబాల్, ఖో ఖో అండర్ 14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జూలపల్లి బాలికల పాఠశాలలో చదువుతు న్నటువంటి కోడూరి దీప్తిని, జూలపల్లి మండల విద్యాధికారిణి కె.సరస్వతి ప్రశం సించారు.ఈ సందర్భంగా ఎంఈఓ సరస్వతి మాట్లాడుతూ తమ తల్లిదం డ్రులకు,పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ఆడి మంచి పేరు తీసుకురావాలని, బాలికలు క్రీడల పట్ల చూపించే శ్రద్ధ ఎంతో స్ఫూర్తిదాయకమని వారు అన్నారు.

## పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణదని పలువురు వక్తలు అన్నారు. శనివారం పెద్దపల్లిలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు అందంగా బతుకమ్మలను పేర్చి తీసుకొని వచ్చి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసి ఆట పాటతో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌పై నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

జిల్లా టీజ్యాక్ అధ్యక్షుడు బొంకూరి శంకర్

గోదావరి ఖని, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడానికి జిల్లా టీజ్యాక్ చైర్మన్ బొంకూరి శంకర్ తీవ్రంగా ఖండించారు.రామగుండం లోని ఒక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు వారి సొసైటీకి 10 గుంటల భూమి కేటాయించడానికి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా కలెక్టర్ డబ్బులు అడుగుతున్నారని ఆరోపించడాన్ని టీజ్యాక్ చైర్మన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడు ప్రజా సమస్యలు విద్యా ఉద్యోగాలు యువత భవిష్యత్తు వృద్ధుల సంక్షేమం వంటి అనేక అంశాలపై కృషి చేస్తున్నారని, కలెక్టర్ పై అసత్య ప్రచారం చేయడం ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బ తీయడమేనని అన్నారు.కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలలో విద్యార్థులకు తగిన వత్తులు రూపకల్పనకై అన్ని విధాల నిధులు విడుదల చేస్తూ నాణ్యమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, సీనియర్ సిటిజన్ జాకిట్ ప్రకారం కొడుకులు వారి వృద్ధులను తల్లిదండ్రులను సంక్షేమం చూడనట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు కలెక్టర్ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా శ్రమిస్తున్న కలెక్టర్ పై ఆరోపణలు చేయడం పనిచేసే ఉద్యోగులు మన భావాలకు తీవ్రమైన భంగం కలుగుతుందని దీనిని జేఏసి పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వీర బుచ్చయ్య మాధవి రవీందర్ ప్రభాకర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మంథని వార్త

## కాకతీయలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెలంగాణ ప్రభుత్వము దసరా పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఈ సంబరాలు ముందస్తుగా నిర్వహించారు. టీచర్లు విద్యార్థులు కలిసి వివిధ రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ సంస్కృతిని, ప్రకృతిని గౌరవించడం ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు. ప్రకృతిలోని పువ్వులనే బతుకమ్మగా తయారుచేసి పూలనే పూజించే పండగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్య శాఖ సొసైటీల ద్వారా నగదును అందించాలి

-ముత్తారం సొసైటీ జనరల్ సెక్రటరీ కుక్కల చందు

ముత్తారం, ప్రభాతవార్త:



ముదిరాజ్‌లకు చేప పిల్లలకు బదులు మత్స్య శాఖ సొసైటీల ద్వారా నగదును అందించాలని ముత్తారం పారుపల్లి సొసైటీ జనరల్ సెక్రటరీ కుక్కల చందు విజ్ఞప్తి చేశారు. శనివారం ముత్తారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారులకు ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ఇంకా ప్రారంభం కాకపోవడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యూలై, ఆగస్టు నెలల్లో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేయకపోవడంతో మత్స్యకారుల్లో ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. చేప పిల్లల పంపిణీ ఆలస్యం కావడం వల్ల చెరువులో మత్స్య కార్మికులు డబ్బులు చెల్లించి చేపలు వదిలారని తెలిపారు. ఇప్పుడు చేప పిల్లలు పంపిణీ చేసిన గాని అవి పూర్తిస్థాయిలలో ఎదుగుదల రాక మత్స్యకారులకు నష్టమే జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు మత్స్యశాఖ సొసైటీలకు నగదు అందించి మత్స్యశాఖ సొసైటీల అభివృద్ధికి తోడ్పడాలని మత్స్యకారుల పక్షాన వేడుకున్నారు.

## రూ.లక్ష మాఫీ చేయించి మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి

ముత్తారం, ప్రభాతవార్త:

రూ.లక్ష మాఫీ చేయించి మృతుని కుటుంబానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అండగా నిలిచారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్‌కు చెందిన నిరుపేద సొల్లు తిరుపతి కుమారుడు సొల్లు సాత్విక్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో గత కొద్ది రోజుల క్రితం చికిత్స తీసుకుంటుండగా, ఆ సమయంలో మంత్రి శ్రీధర్‌బాబు 2 ఎల్ఓసిలు మంజూరు చేయించారు. సాత్విక్ ఆరోగ్యం మరింత విషమించి దురదృష్ట వశాత్తు అతను మృతి చెందాడు. దీంతో కమాన్‌పూర్ మార్కెట్ వైస్ ౕచెర్మన్ మద్దెల రాజయ్య మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన మంత్రి శ్రీధర్‌భాబు ఆసుపత్రిలో చెల్లించాల్సిన లక్ష రూపాయలు మాఫీ చేయించారు. అంతేగాకుండా మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి తరలించేందుకు ఉచిత అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయించారు. దీంతో కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాఠశాలల్లో ఘనంగా ముందస్తు దసరా సంబరాలు

ఎండపల్లి ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర పండగ దసరా పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహిస్తున్న ముందస్తు దసరా సంబరాలు అంబరాన్ని తాకాయి,అలాగే ఎండపల్లి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది విద్యార్థి విద్యార్థులు తీరొక్క పువ్వులతో అందంగా బతుకమ్మలను తయారు చేసుకోవడం ఉపాధ్యాయినిలు విద్యార్థినిలు ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు విద్యార్థుల మాతృమూర్తులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ, బతుకమ్మ దసరా సంబరాల విశిష్టతను తెలుపుతూ,మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలలో పండుగల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రపంచంలో దేవుళ్లను పూలతో పూజిస్తే, ఆ పూలనే పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.అలాగే గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగా దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిలో మానవులకు గల సంబంధాన్ని వివిధ రంగుల పువ్వులను పేర్చి అందమైన బతుకమ్మ గా తయారుచేసి గౌరీదేవిని పూజించే విధానాన్ని విద్యార్థులకు తెలియజేయడం తోపాటు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రాముడు రావణాసురుని వధించిన విధానాన్ని విజయదశమి, దసరా పండుగ జరుపుకోవడం మన ప్రజల సంస్కృతి, సాంప్రదాయంగా అవగాహన కల్పించడం తో పాటు అనంతరం రావణాసురుని దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రమాదేవి ,మాలతి, ప్రశాంత్, నరేష్ కుమార్ ,కృష్ణారెడ్డి, శ్రీలత, శిరీష, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన రిష్వీక్ వర్మ

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నిర్వహించిన దసరా సంబరాలు కార్యక్రమంలో, తెలంగాణ ప్రజా కవి కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో, మండల కేంద్రానికి చెందిన గౌరీ పవిత్ర చిరంజీవిల పుత్రుడైన 9వ తరగతి విద్యాన భ్యసిస్తున్న గౌరీ రిష్వీక్ వర్మ ప్రతిభ కనబరిచాడు, ప్రతిభకు మెచ్చి , శనివారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, స్వయంగా వారి చేతుల మీదుగా విద్యార్థికి బహు మతిని ప్రధానం చేశారు. కాగా తమ కుమారునికి, ఉత్తమ విద్యను బోధి స్తున్న ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారికి,ఉపాధ్యాయ బృం దానికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీదుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు

-మాల ధారణ మహోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శ్రీ నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో గడి ప్రాంగణంలో శ్రీ దుర్గా మాత నవరాత్రుల్లో భాగంగా సోమవారం నుండి దుర్గాదేవి నవరాత్రులు కొరకు మండపం సిద్ధంమోతోందిదుర్గామాత మాల ధారణ కొరకు భక్తులు సిద్ధమవుతున్నారు గడి లో విశాలమైన ప్రాంగణంలో రంగురంగుల విద్యుత్ కాంతి రోడ్డు పొడుగునా దీపాలతో ముస్తాబు కానుంది బ్రహ్మశ్రీ విలాసాగరం శ్రీనివాస్ శర్మ అమ్మవారి ఉపాసకులచే దీక్ష మాల ధారణ చేయుదురు అమ్మవారి దీక్ష స్వీకరించువారు తేదీ 22 తారీకు సోమవారము ఉదయ పూర్వము 7 గంటల 30 నిమిషాలకు అమ్మవారి సన్నిధానంలో హాజరు కాగలరు మాల ధారణ చేసిన స్వాములకు ప్రతినిత్యం భోజన సౌకర్యాలతో నవదుర్గ సేవా సమితి వారు సమకూర్చారున్నారు



## ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి శనివారం ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ధర్మపురి కి చెందిన వృంద టెక్నాలజీ నిర్వాహకుడు ప్రణీత్ రూ.15 వేలు విలువగల సీసీ కెమెరాలు పాఠశాలకు విరాళంగా అందించడంతో వాటిని సిఐ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సిఐ రాంనర్సింహరెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని పేర్కొంటూ, వాటిని పంపిణీ చేసిన ప్రణీత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, ఉపాధ్యాయ

## విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు అందజేసిన మాజీ సర్పంచ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని అగ్గిమల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు శనివారం మాజీ సర్పంచ్ కొక్కు అంజి భోజనం ప్లేట్లు,గ్లాసులు అందజేశారు.ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా భోజనం మరియు రాగి జావా ను ప్రభుత్వం అందజేస్తుండగా వారికి ప్లేట్లు,గ్లాసులు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసం అవసరాల కోసం ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తాననీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పీ కల్యాణి,ఉపాద్యాయబృందం,కొత్త నారాయణ, కొత్త రెడ్డి ,కొక్కు గంగాధర్ ,సట్ట సురేష్, కోలగాని రవి, కొలగని నాగరాజు,కంకణాల వెంకన్న, ఎనుగందుల రాజేశం ,కుక్కు శంకరయ్య, గొల్లపల్లి రాకేష్లు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## తల్లి జ్ఞాపకార్థం తనయుడి ఔదార్యం

వెల్గటూర్,ప్రభాత వార్త 19:

మండలంలోని కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అదే



గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జక్కుల సుభాష్ యాదవ్ తన స్వగ్రామం పై మమకారంతో తన తల్లి జక్కుల మల్లవ్వ జ్ఞాపకం మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు బ్యాగులు అందించి తన వితరణ చాటుకున్నారు. గత కొన్నేళ్ల క్రితం మూతపడిన కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ఈ విద్యా సంవత్సరం పునః ప్రారంభమైంది. దీంతో పలువురు విద్యార్థులు స్థానికంగా విద్యాభ్యాసానికి అవకాశం లభించింది. ఈ విద్యార్థులకు తన వంతు చేయూతను అందించాలని స్వగ్రామంపై మమకారంతో సుభాష్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.పాఠశాలలో చదువుతున్న 15 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్ల తో పాటు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిల్లు, స్కేళ్ళు, రబ్బర్ చాక్ మార్ తదితర సామాగ్రిని అందించారు.దాతలు చేయూతనందిస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, సుభాష్ తండ్రి మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ముచ్చర్ల తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగ రాజవ్వ, ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేష్, స్థానికులు జక్కుల అంజయ్య, అల్లె సుభాష్, జక్కుల రాజు, కొప్పుల వెంకటేష్, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త:

ఆరోగ్య మహిళా శక్తివం తమైన కుటుంబం కార్య క్రమంలో భాగంగా



ధర్మపురి మండలం, నేరెళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక వైద్య శిబి రాన్ని నిర్వహిం చారు. ఇట్టి వైద్య శిబిరంలో చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డా. శ్రవణ్కుమార్ సుమారు 100 మంది రోగు లను పరీక్షి ంచి మందులతో పాటు చికిత్స కు సంబంధించి సూచనలు అందించారు. అలాగే బిపి, షుగర్,క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ ఆహారం, ప్రసూతి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, వైద్యాధికారులు అర్చన, శివ కుమారి, అస్మ తరన్నుం, సిడిపిఓ వాణిశ్రీ, ఎ సి డి పి ఓ మోనిక, సి హెచ్ ఓలు శ్రీనివాస్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన మృతదేహం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వలస వెళ్లిన గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన వలస కార్మికుడు సాంబారీ స్వామి (47) ఈనెల ఆరవ తేదీన గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. మృతదేహం శనివారం స్వగ్రామానికి చేరింది. గత 15 రోజులుగా మృతదేహం కోసం ఎదురుచూస్తుండగా శనివారం అంబులెన్స్ లో మృతదేహం ఇంటికి చేరగా కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఉన్న ఊరిలో ఉపాధి లేక ఉపాధి నిమిత్తం వలస వెళ్లిన మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

# బాలికలను స్నేహ ద్వారా చైతన్యవంతుల్ని చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



స్నేహ కార్యక్రమం ద్వారా 15 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి వారికి రక్షణ, ఆరోగ్యం, విద్య, ఉపాధి తదితర విషయాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 15 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలను చైతన్యవంతుల్ని చేసే స్నేహ కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల, కళాశాలల్లో చదివే కిషోర బాలికలతో పాటు గ్రామాల్లో బడి బయట ఉన్న బాలికలను గుర్తించాలన్నారు. వారందరినీ గ్రూపులుగా తయారుచేసి స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సంఘాల్లోని బాలిక సభ్యులకు గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో ఉన్న బాలికల రక్షణ, ఉపాధి, చదువు, ప్రభుత్వాలు పథకాలు, కార్యక్రమాలు తదితర రంగాల్లో అవగాహన కల్పించాలని సూచిం చారు. ఇప్పటికే ఉత్తమ ఫలితాలు సాధించిన మహిళా స్వయం సహాయక సంఘాలతో ఈ బాలిక సంఘాలను అనుసంధానిం చాలని తెలిపారు. బయటి బడి బయట ఉన్న వారు చదువు కొనసాగించేలా చూడాలన్నారు. గ్రూపుల ఆవశ్యకత, వాటి వల్ల జరిగే లాభాలు వివరించాలన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, మెప్మా, పోలీస్, విద్య, వైద్య తదితర శాఖలు వీరికి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు, బాల్య వివాహాల అనర్థాలు , విద్యా ప్రాధాన్యత, పోలీస్ సహాయం, బాలికల్లో రక్తహీనత, పోషకాహారం ప్రాధాన్యత, పొదుపు లాభాలు, స్వీయ అభివృద్ధి వంటి వివిధ రకాల అంశాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, మెప్మా పిడి స్వరూపారాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, యువజన క్రీడాధికారి శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని సూచించారు. రామగుండం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సిపి శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వంతో మెదలాలని, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండిరగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేలన్నారు. భీమారానికి చెందిన ఒక మూగ, చెవిటి మైనర్ బాలికను మానభంగం చేసిన పొక్సో కేసు విషయంలో శ్రీరాంపూర్‌కి చెందిన అనువాదకుడు కే.యోసేపు కోర్ట్‌లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పారు. ఈ కేసులో న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 12,500 జరిమానా, అలాగే బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వాలని తీర్పునిచ్చారు. కేసులో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన కే.యోసేపును సిపి సన్మానించారు. సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, ఎఆర్ ఏసిపి ప్రతాప్, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసిఆర్‌బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తదితరులున్నారు.

# అంగన్వాడీ, భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి..

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో శనివారం గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు, పాఠశాలల్లో గల కిచెన్ షెడ్, సౌచాలయాల నిర్మణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, సౌచలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిదంగా మార్కౌట్ చేసిన పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించిన భవనాలను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తే దారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శితిలావస్థ లో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైనా అంగన్వాడీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు. స్థల సేకరణ విషయంలో సమస్యలుంటే గ్రామ సభలల్లో తెలియజేయజేసి పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల సౌచ్చలయాల నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు మరమ్మతు పనులకు ఎస్డిఆర్ఎఫ్ నిధులు వినియోగించుకోవాలని తెలిపారు. నిర్మాణాల స్థల సేకరణ కొరకు దాతలు ముందుకొస్తే ప్రోత్సహించాలి. రేపటి నుండి దసరా సెలవులు ఉన్నందున అంగన్వాడీ, భావిత సెంటర్ లలో పనులను సెలవులు పూర్తయ్యేలోపు త్వరగా పూర్తి చేయాలి. మండలాల వారిగా అధికారులు పలు సమస్యలను కలెక్టర్ కు తెలుపగా పలు సూచనలు తెలిపారు. పనులు పూర్తి చేసి బిల్లులు పొందాలని గుత్తేదారులకు తెలుపపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిడబ్ల్యూవో నరేష్, డిఈవో కే. రాము, ఎంపిడివో లు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆగని ఇసుక అక్రమ రవాణా అరికట్టేది ఎప్పుడు?

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ చుట్టుపక్కల ధర్మపురి గోదావరి పరివాహక గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది అర్ధరాత్రి సమయంలో అనుమతులు లేకుండా నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ల లతో రోడ్డుపై అతివేగంగా నడుపుతూ గ్రామస్తులను భయాందోళనలకు గురి చేస్తున్నారు గ్రామస్తులు ఎవరైనా అడ్డుకొని ఇసుక పర్మిషన్ లేకుండా నెంబర్ ప్లేట్ లేకుండా ఎలా ట్రాక్టర్ తో ఇసుక రవాణా చేస్తున్నారని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది ట్రాక్టర్ యజమానులు అనుమతులు లేకుండా అక్రమంగా 3040 ట్రాక్టర్ల లోడ్ల ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ప్రభుత్వం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇసుక తరలించుటకు అనుమతి ఇవ్వగా అర్ధరాత్రి సమయంలో అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్నా మూడు ట్రాక్టర్లను అదే గ్రామానికి చెందిన పెద్దమనిషి కొందరు యువకులు కలిసి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ట్రాక్టర్ యజమానులను ఇకపై అక్రమఇసుక రవాణా చేయకూడదని హెచ్చరించినట్లు సమాచారం గ్రామస్తులే స్పందించడం కాకుండా అధికారులు సైతం స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా అరికట్టి భూగర్భ జలాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు



# శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు జగిత్యాల పట్టణంలోని మార్కెట్ లో గల పురాతనమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారుఅర్చకులు జీవన్ రెడ్డి పేరు పైన అర్చన చేసి ఆశీర్వచనాలు అందజేశారుపూజల అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...జగిత్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పసిడి పంటలతో సిరి సంపదలతో నిండు ఆరోగ్యాలతో క్షేమంగా ఉండే విదంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృప మన అందరి పై ఉండాలని అన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

పట్టణంలోని విద్యానగర్ శ్రీ చైతన్య హై స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయిపిల్లలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఉమా , ప్రిన్సిపాల్‌సుమలత, సిబ్బంది, విద్యార్థులు చురుకుగాపాల్గొన్నారు.

# ఎన్టిపిసి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**




జాతీయ ఆరోగ్య మిషన్ స్వాత్ నారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ఎన్ టి పి సి ధన్వంతరి ఆసుపత్రి , హెచ్ ఆర్ తో కలిసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లిప్రి నేతృత్వంలో ప్రభావిత గ్రామమైన రోంపికుంట లో మహిళా స్పెషలిస్ట్ డాక్టర్లచే మెగా హెల్త్ క్యాంప్ శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ అర్చనా జామ్వాల్, ఫిజిషియన్ సోమ్య, నేత్ర వైద్యురాలు డాక్టర్ పూజ , సర్జన్ డాక్టర్ జ్వాల, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సవీనా మరియు ఎం ఎం యు బృందం పాల్గొన్నారు. రక్తహీనత, డయాబెటిస్, రక్తపోటు, వక్రీభవన లోపాలు, గుండె జబ్బుల కోసం మహిళా రోగులకు స్క్రీనింగ్ చేశారు. ఎచ్ బీ పరీక్ష, రక్తంలో చక్కెర పరీక్ష, రక్తపోటు కొలత జరిగింది. జనన పూర్వ తల్లుల నివారణ తనిఖీ కూడా నిర్వహించారు. విజువల్ అక్యూటీ జరిగింది .ఆరోగ్యకరమైన ఆహారం, రక్తహీనత నివారణ, గైనెక్ క్యాన్సర్ల స్క్రీనింగ్ పై స్పెషలిస్ట్ వైద్యులు అవగాహన అందించారు. మొత్తం 135 మంది గ్రామస్థులు... శిబిరం నుండి లబ్ధిదారులు ప్రయోజనం పొందారు. ఉచిత సంప్రదింపులు, మందులు.. ప్రిస్బయోపిక్ కళ్ళద్దాలను అవసరమైన వారికి అందజేశారు. ఈ డి సమంత , బిజోయ్ కుమార్ సిక్దార్ , వేముగంటి యుగేందర్ రావు , సీనియర్ అధికారులు , గ్రామ సర్పంచ్ ఈ శిబిరానికి హాజరయ్యారు.

## పోషణ్ మాస ఉత్సవాలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని పలు అంగన్వాడి కేంద్రాలలో శనివారం పోషణ్ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రాజెక్టు సిడిపీఓ ఉమారాణి పాల్గొన్నారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ్ మాస కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. తల్లులకు పిల్లలకు పోచకాహారం తీసుకోవాలని, పిల్లలకు జంక్ ఫుడ్, నూనె, ఉప్పు, చక్కెర, వాడకాన్ని తగ్గించాలని, పోషకాహారం మాత్రమే తీసుకోవాలని కిశోర బాలికల తల్లులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు



భాగ్యలక్ష్మి ్మ, రాధమ్మ, శోభ, శ్రావణి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు 40శాతం వాటా వెంటనే చెల్లించాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

సింగరేణి కార్మికులకు 40శాతం లాభాల వాటా వెంటనే చెల్లించాలని టిఎన్టియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ టి.మణిరామ్ సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి జిఎం కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి లాభాలలో నుంచి కార్మికులకు లాభాల వాటా 40 శాతం, కాంట్రాక్టు కార్మికులకు 30శాతం వాటా తప్పనిసరిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగంటి దామోదర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, కొండి శ్రీనివాస్, కామెర రాజబాబు, బెక్కం వీరేందర్, సుందిళ్ల స్వామి, కనకం పోచమల్లు, రెడ్డి స్వరాజ్యం, మాటేటి లక్ష్మి ్మ, బరిగెల కళావతి, కూసే నర్మద, రొడ్డ బానమ్మ, చిట్యాల అశ్విని, రాజేశ్వరి, బండారి స్రవంతి తదితరులున్నారు.

## ముస్తాబైన పోచమ్మ ఈదమ్మ తల్లి ఆలయాలు

### 22 నుండి 28 తేదీ వరకు ఉత్సవాలు

*బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, ఈదమ్మ ఆలయాల్లో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. ఈనెల 22వ తేదీ నుండి 28 తేదీ వరకు ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జిల్కపల్లి అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ పాండాల రమేష్ గౌడ్ లు తెలిపారు. 22వ తేదీ సోమవారం గణపతి పూజ పుణ్య వచన హారతి తో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23వ తేదీ మంగళవారం యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, అంకురార్పణం, అఖండ నవగ్రహ వాస్తు యోగిని, క్షేత్రపాలక సరస్వతి భద్రమండవ స్థాపన, ప్రధాన కలచ స్థాపన, అగ్ని ప్రతిష్ట, హారతి, స్థాపిత దేవత హవనము, అమ్మ వాళ్లకు ప్రతిమ శోధనము, శతీదీయుక్త జలాధివాసనము. 24వ తేదీ బుధవారం స్థాపిత దేవతార్చన కీల శక్తి, ప్రాణ శక్తిని, మంత్ర మాల పారాయణం, మూల మంత్ర తర్పణ, షయ్యా నివాసము. 25వ తేదీ స్వాతి నక్షత్ర యుక్త ఉచిత లగ్న యందున యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట అమ్మవారి విశ్వరూప సందర్శనం, బలిహరణ, పోచమ్మ అమ్మవారి శాంతి కళ్యాణం. 26న పోచమ్మ తల్లి ఈదమ్మ తల్లి దేవిని దర్శించుకోవడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 27వ తేదీ శనివారం గ్రామ పొలిమేరలో గ్రామ దేవతలకు బైండ్ల వారిచే బలి ప్రధానము కార్యక్రమం నిర్వహించనున్నట్లు పురోహితులు మాడుగుల శ్రీనివాస్ శర్మ చెప్పారు. 28వ తేదీ ఆదివారం పోచమ్మ తల్లి, ఈదమ్మ తల్లి దేవుళ్లకు బోనాలు సమర్పించబడును. రాత్రి 10 గంటలకు పోచమ్మ తల్లి బాగోతం కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి కాటమ్ జంగయ్య యాదవ్, ప్రచార శాఖ దోసపాటి శ్రీనివాస్, కార్యదర్శి సుర్వి బాల్ రెడ్డి, కమిటీ సభ్యులు మన్నే రాజేందర్, కాటన్ మైసయ్య యాదవ్, కొత్త యాదయ్య,ˉ, గండు శ్రీశైలం యాదవ్ రాగిరు బాలరాజు గౌడ్ పాండాల శ్రీనివాస్ గౌడ్, కరిశాక నవీన్ కుమార్ గౌడ్, గంటా రాజినెం గణేష్, గోరు కంటి వినోద్, జిల్కపల్లి శ్రీను, మన్నె మల్లేష్, మూటపురం రాజు, మంద బాలస్వామి, మంద మహేందర్ ఉన్నారు.

## మహిళలు ఆరోగ్యకరమైన జీవితం గడపాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

:మహిళలు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఎయిమ్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ జాన్ మెడికల్ సూపర్డెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అబ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో శనివారం స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎయిమ్స్ హౌస్ కీపింగ్ మహిళా సిబ్బందికి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహం తెం శాంతా సింగ్ సూచన మేరకు యోగ శిక్షకురాలు నీరజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన మహిళ సాధికారత కలిగిన కుటుంబానికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ గోవిందరావు, అదనపు నోడల్ అధికారి వందన వైద్యులు సాయిలు, వసంత, అనూష పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఉపాధ్యాయుని కేటాయింపు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని కంది కట్కూరు ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయున్ని కేటాయించాలని పిల్లల తల్లి దండ్రులు శనివారం బస్ స్టాండ్ ఆవరణలో నిరసన చేపట్టారు. మండల పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామానికి వెళ్లి నిరసన చేపట్టిన తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయున్ని కేటాయించాలని తల్లి దండ్రులు ఎమ్మెల్యే ను కోరగా వెంటనే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో మాట్లాడారు. వెంటనే స్పందించిన కలెక్టర్ కోనరావుపేట మండలములో పని చేస్తున్న ఉపాధ్యాయులు బ్రహ్మంను కంది కట్కూరు పాఠశాలకు కేటాయించడముతో పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, కలెక్టర్ కు గ్రామస్థులు ధన్యవాదములు తెలిపారు.

## ఆరోగ్య శిబిరాలతో మహిళలకు ఆరోగ్య రక్ష

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త:*



మండలంలోని దాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లోభాగంగా శనివారము మహిళలకు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, రక్తహీనత, మాతా శిశు సంరక్షణ, కంటి, బిపి, షుగర్ మరియు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. మోడీ జన్మదిన సందర్బంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు మండలములోని ఆయా గ్రామాల్లో ఉచిత శిబిరాలు జరుగుతాయని వైద్యాధికారి ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాధవి, గౌస్ పాషా, ప్రమోద, ఫార్మాసిస్ట్ అనిల్, హెచ్ ఈ వో వెంకట రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ముఖ్య మంత్రి సాయ నిధి తోడ్పాటు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయములో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి సాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 23 మంది లబ్ధిదారులకుకళ్యాణ చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం పేదలకే పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల తహశీల్దార్ ఫారుఖ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*



పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణలోనే ప్రత్యేకంగా జరుపుకునే బతుకమ్మ పండుగను పువ్వులను పూజించే పండుగను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. పండగ సంబరాలు నిర్వహించడం తో విద్యార్థులకు ప్రత్యేకత అర్థమవుతుందన్నారు. బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎన్నికల హామీని నిలబెట్టాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమం అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీని నిలబెట్టుకోవాలని ఆయా గ్రామాల వికలాంగులు శనివారం కోరారు. వికలాంగుల పెన్షన్ 6 వేలు, ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలు, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15 వేలు వెంటనే చెల్లించాలన్నారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజు, కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్, మంద రాజు, లక్ష్మారెడ్డి, కాసుపాక సురేష్, రాజయ్య, మామిడి రాయమల్లు, శంకర్, లకపాక శంకర్, వ ామిడిరాజు, మచ్చ రాజలింగం, సావనపెల్లి రాములు పాల్గొన్నారు.

## కార్మిక నేతకు శుభాకాంక్షలు...

*...గోదావరిఖని, ప్రభాత వార్త:..*

....సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాజీ అధ్యక్షులు కామ్రేడ్ వై గట్టయ్య గారి పుట్టిన రోజు సందర్భంగా ఓసిపి 5 ఏఐటియుసి ప్రాజెక్టు కమిటీ నాయకులు గట్టయ్య గారి ఇంటికి వెళ్ళి బర్త్ డే కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం గోదావరిఖని పవర్ హౌజ్ కాలనీ లోని గట్టయ్య గారి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గట్టయ్య గారు 1945 సెప్టెంబర్ 20 న మంథని దగ్గర లోని గుంజపడుగ లో జన్మించారని, నేటి తో ఆయన 80 సంవత్సరాలు పూర్తి చేసుకుని 81 వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా ఆరోగ్యం గా ఉండాలని వారు ఆకాంక్షి ంచారు. సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం గట్టయ్య గారు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి లో 1965 నుంచి 2023 వరకు వివిధ పదవులు చేపట్టి నిరంతరం పోరాటం చేశారని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, నాయకులు రాయుడు శ్రీనివాస్, భక్తి శ్రీనివాస్, యేలేశ్వరం సత్యనారాయణ, చీకటి అంజయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ లు పాల్గొని గట్టయ్య గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.